SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

RNI APTEL / 2018/76380

జాతీయ తెలుగు దినపత్రిక

CIRCULATED AT ANDHRAPRADESH / TELANGANA AND NEW DELHI | శనివారం 23 డిసెంబర్, 2023 | సంపుటి : 5 / సంచిక : 292 / పేజీలు : 8 / వెల : రూ.2/-




అప్పులు తీసుకోవడంలో ఆంధ్రప్రదేశ్

## టాప్-3 : తెదేపా

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నట్లు ఆర్బీఐ నివేదిక చెప్పిందని తెదేపా అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్ అన్నారు. అప్పులు తీసుకోవడంలో రాష్ట్రం ..2వ పేజీలో

మంత్రి ఉష శ్రీచరణ్ వ్యాఖ్యలకు నిరసనగా ఏపీలో

## అంగన్‌వాడీల ఆందోళన

అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు
చీరల కోసం రూ.16 కోట్లు ఇచ్చాం
స్మార్ట్‌ఫోన్లకు రూ.85 కోట్లు వెచ్చించాం.. రీఛార్జ్‌ల
కోసం రూ.12 కోట్లు ఖర్చు చేశాం
..అంటూ...మంత్రి ఉష శ్రీచరణ్ విలేకరుల
సమావేశంలో చెప్పడం సిగ్గుచేటు..
మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని
అంగన్‌వాడీలు నిర్బంధించారు 2
మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్ వద్ద
బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తల మధ్య
వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది

## ముందస్తు చర్యల పట్ల...

# దృష్టిపెట్టాలి

కోవిడ్ అప్రమత్త చర్యలపై సమీక్ష
సీఎం జగన్ కీలక ఆదేశాలు

- ఈ వేరియంట్ వల్ల ఆందోళన అనవసరమంటున్న వైద్యులు
- అత్యంత బలంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ..
- విలేజ్ క్లినిక్ వ్యవస్థను ముందస్తు చర్యలకోసం అలర్ట్ చేయాలి
- కొత్తవేరియంట్ లక్షణాలు, తీసుకోవాల్సిన చర్యలపై
- విలేజ్ క్లినిక్స్ స్టాఫ్‌కు అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా
- బోధన చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం
- ఆస్పత్రిలో చేరే పరిస్థితులు లేకుండానే రికవరీ అవుతున్నారు
- డెల్టా వేరియంట్ తరహా లక్షణాలు లేవని తేల్చిన అధికారులు
- లక్షణాలు ఉన్నవారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేస్తున్నాం
- పాజిటివ్ వచ్చిన శాంపిల్లను విజయవాడ జీనోమ్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నాం
- కొత్త వేరియంట్లను గుర్తించడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తున్నాయి
- గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ పెడుతున్నాం
- ప్రభుత్వ పరంగా ముందస్తు చర్యల్లో.. ఆక్సిజన్ ఇన్‌ఫ్రాను సిద్ధంచేస్తున్నాం
- ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, డి-టైప్ సిలిండర్లు కూడా సిద్ధంచేశాం



**తాడేపల్లి:** కోవిడ్ కొత్త వేరియంట్ జేఎన్-1 విస్తరిస్తుందన్న సమాచారం నేపథ్యంలో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ముందస్తు చర్యలపై దృష్టిపెట్టాలని సీఎం ఆదేశించారు. ఎలాంటి ఆందోళన అవసరం లేదన్న అధికారులు.. ఆస్పత్రిలో చేరే పరిస్థితులు లేకుండానే రికవరీ అవుతున్నారని వెల్లడించారు. డెల్టా వేరియంట్ తరహా లక్షణాలు లేవని తేల్చిన అధికారులు.. అయితే జేఎన్-1కు వేగంగా విస్తరించే లక్షణం ఉందని వివరించారు. లక్షణాలు ఉన్నవారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. "పాజిటివ్ వచ్చిన శాంపిల్లను విజయవాడ జీనోమ్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నాం. కొత్త వేరియంట్లను గుర్తించడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ పెడుతున్నాం. అలాగే ఆస్పత్రుల్లో పర్సనల్ కేర్ కిట్లు కూడా అందుబాటులో ఉన్నాయి. అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ పరంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఆక్సిజన్ ఇన్‌ఫ్రాను సిద్ధంచేస్తున్నాం. పీఎస్ఏ ప్లాంట్లు నడిపి సత్వర వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తున్నాం. అలాగే ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు, డి-టైప్ సిలిండర్లు కూడా సిద్ధంచేశాం. 56,741 ఆక్సిజన్ బెడ్లు కూడా సిద్ధంగా ఉన్నాయి" అని అధికారులు వెల్లడించారు.

ఈ వేరియంట్ వల్ల ఆందోళన అనవసరమని వైద్యులు చెప్తున్నారు.. ముందస్తు చర్యల పట్ల దృష్టిపెట్టాలి... అత్యంత బలంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను, విలేజ్ క్లినిక్ వ్యవస్థను ముందస్తు చర్యలకోసం అలర్ట్ చేయాలి... కొత్తవేరియంట్ లక్షణాలు, తీసుకోవాల్సిన చర్యలపై విలేజ్ క్లినిక్స్ స్టాఫ్‌కు అవగాహన కల్పించాలి... ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం

# వాహనదారులకు గుడ్‌న్యూస్..

## పెండింగ్ చలానాలపై భారీ డిస్కౌంట్

వాహనదారులకు గుడ్ న్యూస్ చెప్పిన రేవంత్ సర్కార్.. వారి పెండింగ్ చలాన్లపై 80% డిస్కౌంట్..
ఈ నెల 26 నుంచి జనవరి 10 వరకు డిస్కౌంట్‌తో చలానాల చెల్లింపునకు అవకాశం



తెలంగాణలో వాహనదారులకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. పెండింగ్ చలాన్లపై డిస్కౌంట్ ఆఫర్ ప్రకటించింది. టూవీలర్స్‌కి 80%, ఫోర్‌వీలర్స్, ఆటోలు, కార్లు కు 60% డిస్కౌంట్ ప్రకటించింది. లారీలతో పాటు ఇతర హెవీవెహికిల్స్‌కి 60% తగ్గింపు ఇవ్వనున్నట్లు పేర్కొంది. RTC బస్సులకు 90% మినహాయింపును ఇచ్చారు. ఈ నెల 26 నుంచి జనవరి 10 వరకు డిస్కౌంట్‌తో చలానాల చెల్లింపునకు అవకాశం ఇచ్చింది. గతంలో ఇచ్చిన దానికంటే.. పోలీసులు ఎక్కువ డిస్కౌంట్ ప్రకటించారు. ఆన్లైన్‌తో పాటు, మీసేవ సెంటర్స్‌లో డిస్కౌంట్‌లో చలాన్స్ పేమెంట్ చేయవచ్చు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్‌లపై డిస్కౌంట్లను ఆమోదించినట్లు తెలిపింది. ఈ తగ్గింపులను డిసెంబర్ 30 (శనివారం)న ..2వ పేజీలో

## భారత్‌ను చైనాతో...

# పోల్చొద్దు..!

మోదీ కీలక వ్యాఖ్యలు

భారత్‌ను ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోల్చాలి

- ..కానీ... పొరుగు దేశం చైనాతో కాదు...చైనా ప్రజాస్వామ్య దేశం కాదు..
- దేశంలో నిరుద్యోగం, అవినీతి, పాలనాపరమైన అడ్డంకులు ఉందంటూ వ్యాఖ్యలు
- ఆర్థిక వృద్ధి గురించి మాట్లాడేటప్పుడు భారత్‌ను చైనాతో పోల్చడం సరికాదు..
- దిల్లీని ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోలిస్తే మరింత సముచితంగా ఉంటుంది
- ఎందుకంటే మా పొరుగు దేశంలో ప్రజాస్వామ్య పాలన లేదు...
- ఇక, అవినీతి, నిరుద్యోగం వంటి సవాళ్లే ఉంటే.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా
- అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ గుర్తింపు సాధించేది కాదు
- ప్రపంచ స్థాయి కంపెనీల్లో సీఈవో హెూదాల్లో ఉన్న భారత సంతతి వ్యక్తులు
- భారత్‌లో నైపుణ్యాల అంతరం లేదని చెప్పేందుకు ఇదే సరైన ఉదాహరణ
- విదేశీ కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం లక్ష్యం..



భారత్‌ను ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోల్చాలి గానీ.. పొరుగు దేశం చైనాతో కాదని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. చైనా ప్రజాస్వామ్య దేశం కాదని ఆయన వ్యాఖ్యానించారు.

**దిల్లీ:** ఆర్థిక వృద్ధి విషయంలో భారత్‌ను పదేపదే చైనాతో పోల్చడాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వ్యతిరేకించారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించారు. మన పొరుగున ఉన్న చైనా ప్రజాస్వామ్య దేశం కాదని, అక్కడ నియంతృత్వ పాలన ఉందని విమర్శించారు. ఈ సందర్భంగా దేశంలో నిరుద్యోగం, అవినీతి, పాలనాపరమైన అడ్డంకులు, నైపుణ్యాల అంతరం ఉందంటూ వ్యక్తమవుతున్న ఆందోళనలను కూడా ప్రధాని తోసిపుచ్చారు. "ఆర్థిక వృద్ధి గురించి మాట్లాడేటప్పుడు భారత్‌ను చైనాతో పోల్చడం సరికాదు. దిల్లీని ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోలిస్తే మరింత సముచితంగా ఉంటుంది. ఎందుకంటే మా పొరుగు దేశంలో ప్రజాస్వామ్య పాలన లేదు" అని మోదీ వ్యాఖ్యానించారు. ఇక, అవినీతి, నిరుద్యోగం వంటి సవాళ్లే ఉంటే.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ గుర్తింపు సాధించేది కాదని అన్నారు. "ప్రపంచ స్థాయి కంపెనీల్లో భారత సంతతి వ్యక్తులు సీఈవో హెూదాల్లో ఉన్నారు. భారత్‌లో నైపుణ్యాల అంతరం లేదని చెప్పేందుకు ఇదే సరైన ఉదాహరణ" అని మోదీ తెలిపారు. విదేశీ కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పెట్టుబడులకు అనుకూలమైన పరిస్థితులను కల్పిస్తోందని ప్రధాని ఈ సందర్భంగా వెల్లడించారు. తద్వారా ప్రపంచ స్థాయి కంపెనీలు ..2వ పేజీలో

## తిరుమలకు పోటెత్తిన భక్తులు..

# సర్వదర్శనం నిలిపివేత

ఏటీసీ వద్ద తితిదే విజిలెన్స్ సిబ్బందితో వాగ్వాదానికి దిగిన భక్తులు
వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భారీ సంఖ్యలో వస్తున్న భక్తులు
మరోవైపు శ్రీవారి వైకుంఠ ద్వార సర్వదర్శన టోకెన్లను తితిదే పంపిణీ చేస్తోంది
మరోవైపు పెద్ద సంఖ్యలో చేరుకున్న పలువురు న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు
ఇప్పటికే రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లను తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేసింది

**తిరుమల:** తిరుమలలో శ్రీవారి సర్వదర్శనంపై గందరగోళం నెలకొంది. శుక్రవారం టికెట్లు లేకుండా సర్వదర్శనానికి వచ్చిన భక్తులను తితిదే అధికారులు క్యూలైన్లలోకి అనుమతించడం లేదు. దీంతో ఏటీసీ వద్ద తితిదే విజిలెన్స్ సిబ్బందితో భక్తులు వాగ్వాదానికి దిగారు. శనివారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భారీ సంఖ్యలో భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. ఇప్పటికే వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్లు నిండిపోయి.. నారాయణగిరి అతిథి గృహం వరకు క్యూలైన్ చేరుకుంది. దీంతో వైకుంఠద్వార దర్శనానికి ఇబ్బంది కలుగుతుందని భావించి, టోకెన్లు లేని వారిని దర్శనానికి తితిదే అధికారులు నిరాకరించారు. రేపటి సర్వదర్శన టికెట్లు ఉన్న వారిని సాయంత్రం క్యూ లైన్లలోకి పంపిస్తామని తెలిపారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం టోకెన్లు లేకపోయినా సర్వదర్శనానికి అనుమతిస్తామని తితిదే తొలుత



ప్రకటించింది. అయితే భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో టోకెన్లు ఉన్నవా



రికే దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపింది. మరోవైపు శ్రీవారి వైకుంఠ ద్వార సర్వదర్శన ..2వ పేజీలో

సీమకిరణం
శనివారం 23 డిసెంబర్, 2023

# వాహనదారులకు గుడ్‌న్యూస్..

**(మొదటిపేజి తరువాయి)** తెలంగాణ హైకోర్టు పర్యవేక్షణలో నిర్వహించే మెగా జాతీయ లోక్ అదాలత్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న చలాన్‌లను కలిగి ఉన్న వ్యక్తులు 26/12/23 నుంచి E చలాన్ ట్రాఫిక్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో వాటిని క్లియర్ చేయవచ్చు. 10/01/24 వరకు ఈ డిస్కౌంట్ ఆఫర్ అమల్లో ఉంటుంది. 2022 లో డిస్కౌంట్ ఇచ్చినప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 300 కోట్ల చలాన్స్ వసూలయ్యాయి. ఆ తర్వాత జనరేట్ అయిన చలాన్లకు సరిగా డబ్బులు వసూలు కాలేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్లకు పైగా చలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. తెలంగాణలో ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే వారి సంఖ్య నానాటికి పెరిగిపోతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ పోలీసులు పదేపదే చెప్పినా.. వాహనదారులు పట్టించుకోవడవం లేదు.. దీంతో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఓవర్ టెకింగ్, రాంగ్ రూట్‌లో వెళ్లడం, మద్యం తాగి వాహనాలు నడపడం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా నడపడం తదితర నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. దీంతో ఆయా వాహనాల ఓనర్ల పేరుపై ట్రాఫిక్ చలాన్లు పెరిగిపోతున్నాయి. చలాన్లు పడుతున్నా వాటిని కట్టకుండా నిర్లక్ష్యం చేస్తుండటంతో తెలంగాణ ప్రభుత్వం డిస్కౌంట్ ఇవ్వాలని నిర్ణయించింది.

## భారత్‌ను చైనాతో పోల్చొద్దు..!

**(మొదటిపేజి తరువాయి)** భారత్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇదే ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ పలు కీలక అంశాల గురించి ప్రస్తావించిన విషయం తెలిసిందే. భారత్‌లో మైనార్టీలను అణచివేస్తున్నారన్న విమర్శలపై ఆయన స్పందిస్తూ.. "వివిధ రకాల వేదికలపై విమర్శకులు(విపక్షాలు) తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడిస్తారు. అలాంటప్పుడు ఆరోపణలకు సమాధానం చెప్పి.. వాటిని ఖండించే హక్కు అవతలి పక్షానికి ఉంటుంది" అని మోదీ తెలిపారు.

### తిరుమలకు పోటెత్తిన భక్తులు..

## సర్వదర్శనం నిలిపివేత

**(మొదటిపేజి తరువాయి)** టోకెన్లను తితిదే పంపిణీ చేస్తోంది. భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తడంతో రాత్రి నుంచే టోకెన్లు జారీ చేయడం మొదలు పెట్టింది. మరోవైపు పలువురు



న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నారు. వీఐపీలకు వసతి గదులు కేటాయించలేక తితిదే అధికారులు తలలు పట్టుకుంటున్నారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజుల కోసం టికెట్లను ప్రత్యేక రంగుల్లో ముద్రించారు. ఇప్పటికే రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్లను తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేసింది.

### అప్పులు తీసుకోవడంలో....

## ఆంధ్రప్రదేశ్ టాప్-3: తెదేపా



**(మొదటిపేజి తరువాయి)** మన దేశంలోనే టాప్-3లో ఉన్నట్లు ఆయన తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయకుమార్ మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అన్ని రాష్ట్రాలు కలిసి ఆర్‌బీఐ ద్వారా చేసిన రుణాలు 88.4 శాతమైతే.. ఏపీ ఒక్కటే 11.6శాతం అప్పులు చేసిందని ఆయన పేర్కొన్నారు. "విద్యారంగంలో తెదేపా హయాం కంటే వైకాపా ప్రభుత్వం ఇప్పుడు ఖర్చుపెట్టేది తక్కువ. బడ్జెట్‌లో విద్యారంగం అభివృద్ధికి ఖర్చు చేసింది 11.7 శాతమే. ఈ కేటాయింపుల్లో ఏపీ 24వ స్థానంలో ఉంది. మరోవైపు ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రులకు నిధులు ఇవ్వడం లేదు. వైద్య రంగంలో మూడేళ్లుగా బడ్జెట్‌లో 5.6 శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. వైద్య రంగంలో ఎక్కువ బడ్జెట్ ఖర్చు చేసే రాష్ట్రాల్లో ఏపీ 18వ స్థానంలో ఉంది" అని విజయకుమార్ తెలిపారు. మౌలిక వసతులకు గతేడాది పెట్టిన ఖర్చు రూ.16వేల కోట్లేనని చెప్పిన ఆయన.. కేటాయింపుల్లో 15వ స్థానంలో ఉన్నట్లు గుర్తు చేశారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పులు 33.5 శాతం కాగా.. రాష్ట్ర ఆదాయంలో 13.9శాతం వడ్డీకే సరిపోతోందని ఆయన వివరించారు.

### మంత్రి ఉష శ్రీచరణ్ వ్యాఖ్యలకు నిరసనగా ఏపీలో

## అంగన్‌వాడీల ఆందోళన

**అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు చీరల కోసం రూ.16 కోట్లు ఇచ్చాం**

**స్మార్ట్‌ఫోన్లకు రూ.85 కోట్లు వెచ్చించాం.. రీఛార్జ్‌ల కోసం రూ.12 కోట్లు ఖర్చు చేశాం**

**..అంటూ...మంత్రి ఉష శ్రీచరణ్ విలేకరుల సమావేశంలో చెప్పడం సిగ్గుచేటు..**

**మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని అంగన్‌వాడీలు నిర్బంధించారు**

**మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**

**పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది**

మంత్రి ఉష శ్రీచరణ్ వ్యాఖ్యలను నిరసిస్తూ అంగన్‌వాడీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ఆందోళన నిర్వహించారు.



**అమరావతి:** మంత్రి ఉష శ్రీచరణ్ వ్యాఖ్యలను నిరసిస్తూ అంగన్‌వాడీ సిబ్బంది ఏపీ వ్యాప్తంగా శుక్రవారం ఆందోళన చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు చీరల కోసం రూ.16 కోట్లు ఇచ్చామని, స్మార్ట్‌ఫోన్లకు రూ.85 కోట్లు వెచ్చించామని, రీఛార్జ్‌ల కోసం రూ.12 కోట్లు ఖర్చు చేశామని మంత్రి ఉష శ్రీచరణ్ విలేకరుల సమావేశంలో చెప్పడం సిగ్గుచేటని వారు మండిపడ్డారు. మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిని అంగన్‌వాడీలు నిర్బంధించారు. మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సీఐటీయూ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విశాఖలోని జీవీఎంసీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. అనంతపురంలో మానవ హారంగా ఏర్పడి రోడ్డుపై బైఠాయించారు. 10 రోజులుగా ఆందోళన చేస్తుంటే ఇప్పుడు గుర్తొచ్చామా అంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.







### కుంభకోణాలకు నిలయంగా

## రైతు భరోసా కేంద్రాలు

**: నాదెండ్ల మనోహర్**



**మంగళగిరి:** రైతు భరోసా కేంద్రాలను వైకాపా ప్రభుత్వం కుంభకోణాలకు నిలయంగా మార్చిందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 వేల రైతు భరోసా కేంద్రాలను నిర్మించాలని నిర్ణయించిందన్నారు. వీటి నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేంద్రం నుంచి రూ.2,300 కోట్లు నిధులు తీసుకొచ్చిందన్నారు. కానీ, గడిచిన ఐదేళ్లలో రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలకు కేవలం రూ.156 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని నాదెండ్ల తెలిపారు. చాలా కేంద్రాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని అన్నారు. వీటికి గత ఏడాది నుంచి అద్దెలు కూడా చెల్లించకుండా భవన యజమానులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. కేవలం దళారులకు లబ్ధి చేకూర్చేందుకు మాత్రమే వీటిని ఏర్పాటు చేశారని విమర్శలు గుప్పించారు. తుపానుల సమయంలో రైతులను ఆదుకోవాల్సిన భరోసా కేంద్రాలు చేతులెత్తేయడంతో ఇబ్బందులు పడుతున్నారని మనోహర్ చెప్పారు. ఈ కేంద్రాలలో రైతులకు ఎక్కువ ధరకు ఎరువులు, విత్తనాలు అమ్ముతున్నారని ఆయన ఆరోపించారు.

## 'కరవు వేళ.. లగ్జరీ విమానంలో ప్రయాణమా?'

**సిద్ధరామయ్యపై భాజపా ఫైర్**

**కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఇతర మంత్రులు కలిసి ఓ ప్రైవేటు జెట్‌లో ప్రయాణించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. రాష్ట్రంలో కరవు పరిస్థితులు నెలకొన్న వేళ.. కాంగ్రెస్ నేతలు లగ్జరీ విమానంలో విహరిస్తున్నారంటూ భాజపా మండిపడింది.**



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఓ ప్రైవేటు జెట్‌లో ప్రయాణిస్తున్నట్లు కనిపిస్తోన్న వీడియో వైరల్‌గా మారింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు రాష్ట్రం కరవు పరిస్థితులు ఎదుర్కొంటుంటే.. మరోవైపు సీఎం సిద్ధరామయ్య, ఇతర మంత్రులు మాత్రం ప్రైవేటు జెట్‌లో విహరిస్తున్నారంటూ ప్రతిపక్ష భాజపా విరుచుకుపడింది. సంపన్న, విలాసవంతమైన జీవనశైలిని ప్రదర్శిస్తున్నారంటూ మండిపడింది. వీడియోలో కర్ణాటక ముఖ్యమంత్రితోపాటు మంత్రులు జమీర్ అహ్మద్ ఖాన్, కృష్ణ బైరేగౌడ తదితరులున్నారు. "రాష్ట్రం మొత్తం తీవ్ర కరవుతో అల్లాడుతోంది. వర్షాభావ పరిస్థితులతో పంటలు కోల్పోయి.. రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. మరోవైపు అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఇటువంటి పరిస్థితుల్లో సీఎం, రాష్ట్ర మంత్రులు వారి సంపన్న, విలాసవంతమైన జీవనశైలిని ప్రదర్శిస్తున్నారు. పైగా.. కేంద్రం నుంచి కరవు సహాయక నిధుల అభ్యర్థన కోసం దిల్లీకి వెళ్లేందుకు విలాసవంతమైన విమానంలో ప్రయాణించడం గమనార్హం. మన దురవస్థను అపహాస్యం చేయడమే ఇది. పన్ను చెల్లింపుదారుల డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయడం కాంగ్రెస్ మంత్రులకు చాలా సులభం!" అని భాజపా కర్ణాటక అధ్యక్షుడు బీవై విజయేంద్ర 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ఈ ఆరోపణలను సీఎం సిద్ధరామయ్య తిప్పికొట్టారు. "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏ విధంగా ప్రయాణిస్తారు? ఏ విమానంలో రాకపోకలు సాగిస్తారు? భాజపా నేతలను ఈ ప్రశ్నలు అడగండి" అంటూ మీడియాతో చెప్పారు. భాజపా నేతలు ఎప్పుడూ అసంబద్ధ వాదనలు చేస్తుంటారని పేర్కొన్నారు. అంతకుముందు.. మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ఈ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు.

### 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం

## సిగ్గుచేటు: భట్టి విక్రమార్క


**'ఇండియా' కూటమి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో తెలంగాణలో ఇండియా కూటమి పక్షాల నేతలు నిరసన వ్యక్తం చేశారు.**

**హైదరాబాద్:** పార్లమెంటులోకి దుండగులు చొరబడిన ఘటనపై ప్రశ్నించిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను పెద్ద సంఖ్యలో సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ.. 'ఇండియా' కూటమి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌తోపాటు వివిధ ప్రాంతాల్లో తెలంగాణ కాంగ్రెస్ నేతలు, ఇండియా కూటమి పక్షాల నేతలు ధర్నా చేశారు. 'సేవ్ డెమోక్రసీ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు. "అనేకమంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. అలాంటి ఈ దేశంలో ఇప్పుడు అరాచక పాలన సాగుతోంది. పార్లమెంటులో జరిగిన అలజడిపై హోంమంత్రి అమిత్‌షా నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు. పార్లమెంటులో అసలు ఏమీ జరగలేదనే విధంగా ప్రధాని మోదీ, అమిత్ షా వ్యవహరిస్తున్నారు. 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం సిగ్గుచేటు. దేశ రక్షణను భాజపా ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రజాస్వామ్యాన్ని ప్రజలంతా కాపాడాల్సిన అవసరం ఉంది" అని భట్టి పేర్కొన్నారు. పార్లమెంటు ఘటనపై ప్రశ్నిస్తే ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. "ఈ ఘటనకు ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలి. దీనిపై విచారణ జరిపించాలి. భాజపా ఎంపీలు దేశం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఘటనపై పూర్తి బాధ్యత తీసుకుంటూ ప్రధాని మోదీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని కూనంనేని డిమాండ్ చేశారు.




## ఆర్మీ కోసం మరింత సమయం వెచ్చిస్తా: ఎంఎస్ ధోనీ

**అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికినప్పటికీ.. ఎంఎస్ ధోనీకి ఉన్న క్రేజ్ మాత్రం తగ్గలేదు. భారత్‌కు వన్డే, టీ20 ప్రపంచ కప్‌లను అందించిన అతడు ఏం చేసినా ప్రత్యేకమే. ఏం చెప్పినా వైరల్‌గా మారుతుంది.**




ఆట నుంచి వీడ్కోలు పలికిన క్రికెటర్లను 'మీ తర్వాత ప్లానింగ్ ఏంటి?' అని అడిగితే.. మేం వ్యాఖ్యాతలుగా మారుతాం లేదా క్రికెట్ అకాడమీలు పెడతాం లేదా కోచింగ్ వ్యవహారాలపై ఆసక్తి చూపిస్తామనే మాటలు వినిపిస్తుంటాయి. అదే టీమ్‌ఇండియా 'కెప్టెన్ కూల్' ఎంఎస్ ధోనీని ఇదే మాట అడిగినప్పుడు అతడు చెప్పిన సమాధానం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిపోయింది. క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌కు మూడేళ్ల కిందట ధోనీ వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ సారథిగా వ్యవహరిస్తున్నాడు. ప్రస్తుతం 42 ఏళ్ల వయసు కలిగిన ధోనీకి వచ్చే ఐపీఎల్ సీజనే చివరిదని అంతా భావిస్తున్నారు. ఈ క్రమంలో ఓ కార్యక్రమంలో ధోనీకి ఎదురైన ప్రశ్నకు అతడు స్పందించిన తీరు బాగుంది.

### వైకుంఠ ఏకాదశి పర్వదినం..

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**ప్రస్తుతం 4లక్షల 24వేల టోకెన్లను ఆఫ్‌లైన్‌లో కౌంటర్ల ద్వారా ఇష్యూ చేస్తోంది. టోకెన్లు ఉన్నవారికి మాత్రమే వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించనుండటంతో టికెట్ల కోసం పోటీపడుతున్నారు భక్తులు. మరోవైపు, తిరుమల శ్రీవారి దర్శనానికి 16గంటలకు పైగా టైమ్ పడుతోంది. నిన్న ఒక్కరోజే సుమారు 60వేల మంది దర్శించుకోగా, ప్రస్తుతం అంతకుమించి భక్తులు దర్శనం వెయిట్ చేస్తున్నారు. కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయి ఉన్నాయి. ఇదిలా ఉంటే, అటు శ్రీశైలంలోనూ భక్తుల రద్దీ కొనసాగుతోంది.**

తిరుమల కొండలు భక్తులతో కిటకిటలాడిపోతున్నాయి. ఇసుకేస్తే రాలనంతగా భక్తజనం పోటెత్తుతోంది. ఎటుచూసినా, ఎక్కడ చూసినా భక్తులే. కొండ పైనా-కిందా ఒకటే రద్దీ. రేపట్నుంచి వైకుంఠ ద్వార దర్శనం ఉండటంలో టోకెన్ల కోసం పోటెత్తుతున్నారు భక్తులు. వైకుంఠ ఏకాదశి టోకెన్ల కోసం నిన్నటి నుంచే క్యూలైన్లలో పడిగాపులు పడుతున్నారు భక్తులు. అంచనాలకు మించి భక్తులు తరలిరావడంతో షెడ్యూల్ కంటే ముందే టోకెన్ల జారీ మొదలుపెట్టింది టీటీడీ. ముందు నిర్ణయించిన ప్రకారం ఈ మధ్యాహ్నం నుంచి టికెట్లు జారీ చేయాల్సి ఉండగా... భక్తుల రద్దీతో గత అర్ధరాత్రి నుంచే టోకెన్లు ఇస్తోంది. ఒక్క తిరుపతిలోనే 90కి పైగా కౌంటర్ల ద్వారా టికెట్లు ఇష్యూ చేస్తోంది టీటీడీ... ఇప్పటికే, రెండు లక్షల 25వేల టికెట్లు, మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టికెట్లను ఆన్‌లైన్‌లో జారీ చేసింది టీటీడీ. ప్రస్తుతం 4లక్షల 24వేల టోకెన్లను ఆఫ్‌లైన్‌లో కౌంటర్ల ద్వారా ఇష్యూ చేస్తోంది. టోకెన్లు ఉన్నవారికి మాత్రమే వైకుంఠ ద్వార దర్శనానికి



అనుమతించనుండటంతో టికెట్ల కోసం పోటీపడుతున్నారు భక్తులు.. మరోవైపు, తిరుమల శ్రీవారి దర్శనానికి 16గంటలకు పైగా టైమ్ పడుతోంది. నిన్న ఒక్కరోజే సుమారు 60వేల మంది దర్శించుకోగా, ప్రస్తుతం అంతకుమించి భక్తులు దర్శనం వెయిట్ చేస్తున్నారు. కంపార్ట్‌మెంట్లన్నీ నిండిపోయి ఉన్నాయి. ఇదిలా ఉంటే, అటు శ్రీశైలంలోనూ భక్తుల రద్దీ కొనసాగుతోంది. రేపు వైకుంఠ ఏకాదశి. తర్వాత రెండు రోజులు వరుసగా సెలవులు. దీంతో శ్రీశైల మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా గర్భాలయ, సామూహిక అభిషేకాలు నిలిపివేస్తున్నట్లు.. అభిషేకాలకు ప్రత్యామ్నాయంగా రోజుకు నాలుగు విడతల్లో మల్లికార్జున స్వామి స్పర్శ దర్శనానికి రేపటి నుంచి మూడురోజుపాటు నాలుగు విడతలుగా అనుమతించనున్నట్లు చెప్పారు. టికెట్లను దేవస్థానం వైబ్? సైట్? ద్వారా నమోదు చేసుకోవాలని ఆలయ అధికారులు సూచించారు. శ్రీశైలంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి..ఏకాదశి రోజు తెల్లవారుజామున స్వామివారి ఉత్తర ద్వార దర్శనం, రావణ వాహన సేవ నిర్వహించనున్నారు. అనంతరం ఉత్సవమూర్తులకు ఆలయంలో పూజలు చేసి.. స్వామి వారి ఆలయ ముఖ మండప ఉత్తర ద్వారం గుండా తీసుకొచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని అధికారులు వెల్లడించారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380

## నియంత పాలనగా బీజేపీ
# నరేంద్ర మోడీ ప్రభుత్వం

**ఆలూరు/హొళగుంద డిసెంబర్ 22 సీమకిరణం:** పార్లమెంట్ లో ఇండియా కూటమి పార్టీల ఎంపీలను సస్పెండ్ చేయడం బిజెపి నియంత పాలనకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ, సిపిఐ మండల నాయకులు హెూతురప్ప,బిఎస్పి ఇంచార్జి రామలింగ, సిపిఎం మండల కార్యదర్శి షాకిర్లు అన్నారు.




శుక్రవారం ఆలూరు అంబేద్కర్ సర్కిల్లో సిపిఎం నాయకులు మైన అధ్యక్షతన జరిగిన ఇండియా కూటమి ఎంపిలను పార్లమెంట్ లో సస్పెండ్ చేయటాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్లో పొగ బాంబు దాడి పై పార్లమెంటు భద్రతా పరిమాణలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తు, బిజెపి ప్రభుత్వం చేస్తున్న నల్ల చట్టాలపై చర్చ పెట్టాలని ప్రశ్నించిన ప్రతిపక్ష ఎంపీలను 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తు,బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించే వారిని గొంతు నొక్కుతుందన్నారు. కేవలం బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకి కావలసిన నల్ల చట్టాలు చేసుకునే ప్రయత్నంలో ఎక్కడ ప్రతిపక్ష ఎంపీలు చర్చకు పట్టుబడతారని ఉద్దేశంతో ఎంపీలను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నటువంటి బిజెపి పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని, తన నియంత పాలనకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని వారు అన్నారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలందరూ కలిసికట్టుగా ఒక తాటి పైకి రావాలని మతోన్మాద పార్టీలను ఎదుర్కోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణ,గోవర్ధన్,సిపిఐ నాయకులు గోపాల్,కాంగ్రెస్ పార్టీ ఆలూరు మండల అధ్యక్షులు తుమ్మలబీడు లక్ష్మన్న, చిప్పగిరి మండల అధ్యక్షులు దేగలపాడు మంజునాథ్, కరెంటు గోవిందు, నియోజమంజునాథ్, కరెంటు గోవిందు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వరకుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, ఎస్సీ సెల్ హాలహర్వి చిప్పగిరి మండలాల అధ్యక్షులు విజయ్ కుమార్, కాజీపురం రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దాం

**తెదేపా మాజీ ఇంచార్జి మల్లికార్జున చౌదరి**



**ఆలూరు/హొళగుంద డిసెంబర్ 22 సీమకిరణం:** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని తెదేపా మాజీ ఇంచార్జ్ మల్లికార్జున చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం దేవేంద్రప్ప సోదరుడు గుర్రం వెంకటస్వామి నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొన్నారు. 2024 లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీ తో గెలుస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం దేవేంద్రప్ప,హరి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్కే . జహీర్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజం
# జయంతి వేడుకలు



**యాడికి డిసెంబర్ 22 సీమకిరణం** మండల కేంద్రంలోని కోన రోడ్డు నందు గల శ్రీ వివేకానంద పాఠశాల నందు గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 136వ జన్మదిన వేడుకలను విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమ ప్రతిభను చూపిస్తూ కొన్ని గణిత శాస్త్ర ప్రాజెక్టులను తయారుచేసి వాటి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ పి.రంగారెడ్డి ప్రధానోపాధ్యాయురాలు వై. శైలజ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పై దాడి పిరికిపంద చర్య

**ఆలూరు డిసెంబర్ 22 సీమకిరణం** ఆస్పరిలో జర్నలిస్ట్ శివకేశావ్ పై దాడి చేయడం పిరికిపంద చర్య అని ఏపిడబ్ల్యుజెఎఫ్ తాలుకా అధ్యక్ష,కార్యదర్శి రామ్ మోహన్ రాజు,కృష్ణ అన్నారు.






శుక్రవారం ఆలూరు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ వర్కింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆస్పరి మండలంలో ఏర్పాటు చేసిన వైసిపి పార్టి జడ్పీటిసి విరుపాక్షి, అనుచరవర్గానికి చెందిన ఫ్లెక్సీ లను మంత్రి సోదరులు,అనుచరులు తొలగిస్తున్న దృశ్యాన్ని చిత్రీకరిస్తున్న ఆంధ్రజ్యోతి పత్రిక జర్నలిస్టు శివకేశావ్ పై మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ ఆయన అనుచరులు దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు. సుప్రీం కోర్టు అదేశాలున్న జర్నలిస్ట్ లపై దాడి చేయడం పోలీసుల వైఫల్యం అన్నారు. ఇప్పటికైనా దాడి చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని మరల పునరావృతం కాకుండా ప్రభుత్వం,పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ గా ఆలూరు తాలుకా కమిటీ డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జగదీష్ రెడ్డి,సాయి పాల్గొన్నారు.

## నిజాలను రాస్తే విలేకరులపై దాడులా

**ఆస్పరి ఆంధ్రజ్యోతి విలేఖరి శివకేశవ దాడికి నిరసనగా**

**తహసిల్దార్ కు మండల ఏపీయూడబ్ల్యూజే వినతి**

**హొలగుంద డిసెంబర్ 22 సీమకిరణం:** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిజాలను నిక్కచ్చిగా రాసి ప్రజలకు దిశా నిర్దేశం చేసే విలేకరులపై దాడులా...అంటూ మండల ఏపీయూడబ్ల్యూజే గౌరవాధ్యక్షులు అమీర్, అధ్యక్షులు చిన్నహ్యాట నాగరాజులు అన్నారు.



ఈ సందర్భంగా వారు తహసిల్దారు హుస్సేన్ సాబ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆస్పరి ఆంధ్రజ్యోతి విలేకరి శివకేశవ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని అలాగే విలేకరులపై దాడులు జరిపితే అలాంటి వారిపై కఠినంగా శిక్షించేలా చట్టాలను తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే మండల నాయకులు,నాగప్ప, ఈడిగ నాగరాజు గౌడ్,రవికాంత్,మహేష్ గౌడ, వజీర్,సంజీవ్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ప్రతి ఒక్క వినియోగదారుడు వినియోగదారుల హక్కులతో పాటు...
# బాధ్యతల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య**

**కర్నూలు డిసెంబర్ 22సీమకిరణం** సమాజంలో ప్రతి ఒక్క వినియోగదారుడు వినియోగదారుల హక్కులతో పాటు బాధ్యతల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని








జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన అవగాహన సదస్సులో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజుల పాటు జాతీయ వినియోగదారుల వారోత్సవాలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముందుగా హాజరైన అధికారులకు, విద్యార్థులకు జాతీయ వినియోగదారుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. డిజిటల్ వ్యాపారాలలో జరిగే లాభాలను మరియు మోసాలను కూడా విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు బిల్లు తప్పని సరిగా తీసుకొని జాగ్రత్తగా పెట్టుకోవాలని ఏదైనా వస్తువులో లోపం ఉంటే వినియోగదారుల కోర్టు ను ఆశ్రయించి ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని సూచించారు. సమాజంలో ప్రతి వినియోగదారుడు తన హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇక్కడ ఉన్న విద్యార్థులు అందరూ కూడ క్షేత్రస్థాయిలో వినియోగదారులకు వినియోగ హక్కు చట్టం గురించి అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వినియోగదారుల కమీషన్ సభ్యులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల కేసులకు సంబంధించి వినియోగదారుడి కి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాన్నామని, అందుకు అనుగుణంగా వినియోగదారులు కూడా ఎదైనా వస్తువు తీసుకున్న తర్వాత వస్తువు లోపల ఎదైనా లోపము ఉన్నట్లైతే కాన్స్యుమర్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కేసు వేయాలని, కేసు వేసే సమయంలో తప్పకుండా బిల్లులు సమర్పించాలని అలా సమర్పించిన వినియోగదారుల కేసు త్వరగా పరిష్కరించ వచ్చన్నారు. వినియోగదారులు కేసు వేసిన 90 రోజులకు కోర్టు లో పరిష్కారం దొరుకుతుంది అన్నారు. కోర్టు కి రాలేని పక్షంలో ఆన్లైన్ లో ఈ ఫైలింగ్ చేసుకోవచ్చు అని తెలియచేశారు. మన హక్కులని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో వినియోగదారుల కోర్టు ద్వారా పరిష్కరించిన వివిధ కేసులు గురించి సమావేశంలో వివరించారు. జిల్లా వినియోగదారుల రక్షణ మండలి కార్యదర్శి శివమోహన రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పాఠశాల, కళాశాల గదులకే పరిమితం కాకుండా ఇలాంటి అంశాల మీద నిర్వహించిన వ్యాస రచన పోటీలు మరియు వక్తృత్వ పోటీలలో పాల్గొని మరింత జ్ఞానం పెంచుకునేలా చూడాలన్నారు. ఎదైనా వస్తువు కొనేటపుడు వస్తువును పరిశీలించి కొనాల్సిన బాధ్యత మనపై కూడ ఉందన్నారు. కిరాణ దుకాణంలో మరియు షాప్ మార్కెట్లలో వస్తువు కొనే సమయంలో ఎక్స్పైర్డ్ తేదీలను కూడ పరిశీలించి కొనాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ సంవత్సరం 22 కేసులు ఫైల్ చేయగా 60 రోజులకే 18 కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. డిఎస్ఓ %ఖామావీ% ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 24 వరకు జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా ర్యాలీలు మరియు కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. కె వి ఆర్ కళాశాల మరియు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మరియు ఉర్దూ భాషల్లో నిర్వహించిన వ్యాస రచన పోటీలు మరియు వక్తృత్వ పోటీలను నిర్వహించడం జరిగిందని పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం కూడా జరిగిందన్నారు. అనంతరం వినియోగదారుల హక్కు చట్టం మీద జిల్లా స్థాయిల్లో నిర్వహించిన వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన 39 మంది విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వినియోగదారుల సంఘం సభ్యులు, సహాయ పౌరసరఫరాల అధికారి ఆచార్యులు, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల మరియు కెవిఆర్ విద్యార్థినులు, పౌరసరఫరాల కార్యాలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో
# ఆదరణ కేంద్రంకు వితరణ

**కావలి డిసెంబర్ 22 సీమకిరణం** కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం ముంగమూరు ఆదరణ కేంద్రంలో ఉంటున్న నిర్భాగ్యులై ఆదరణ కోల్పోయిన వారికి మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో దుబాయ్ లోని ప్రముఖ వ్యాపార దిగ్గజం అయిన కందే వెంకటేశ్వర్లు యాదవ్ కి నైజీరియా దేశం యొక్క విశిష్ట అవార్డు




అయినటువంటి "హానరీ చీఫ్" అవార్డును ఇచ్చిన శుభ సందర్భంగా చికెన్ బిర్యాని, విద్యార్థులకు బుక్స్ మరియు స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ తన వ్యాపార ఉత్పత్తులను నైజీరియా దేశానికి అందించడం వల్ల తద్వారా తమ దేశ ఆర్థిక పరిపుష్టికి దోహద పడి నందుకు నైజీరియా రాజు చేతుల మీద ఆదేశ ఉన్నత స్థాయి అవార్డు అయిన లిహానరీ చీఫ్లిఅవార్డును అందుకోవడం కావలి ప్రాంతానికి ఎంతో గర్వకారణం అని కందే వెంకటేశ్వర్లు పేద స్థాయి లో వుండి కష్టపడి చదివి ఇంతటి ఉన్నత స్థానానికి ఎదిగి నందుకు అభినందనలు తెలియజేస్తూ వెంకటేశ్వర్లు ఇంకా అత్యున్నత స్థాయికి రావాలని మరెన్నో అవార్డులను అందుకొని భారతదేశ ప్రతిష్టను పెంపొందించి భారతదేశ కీర్తిని పెంచాలని ఆశించారు. అదేవిధంగా ఇటువంటి శుభ సందర్భాల్లో డబ్బులు వృధాగా ఖర్చు చేయకుండా పేదలకు ఒక్కపూటైనా ఆకలి నింపాలనే సహాయం చేయాలనే ఆశయంతో మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని తన సొంత నిధులతో కందే ప్రాణ మిత్రుడైన ఏగురి దాస్ పర్యవేక్షణలో చేయడం చాలా సంతోషకరమని అదేవిధంగా ఇటువంటి అనాధలను, నిర్భాగ్యులను మనసున్న మారాజులు ఆదుకోవాలని మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆశిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని చేయడానికి అవకాశం ఇచ్చిన ముంగమూరు ఆదరణ సంస్థ ఫౌండర్ సింహాద్రి కి కృతజ్ఞతలు తెలిపుతూ ఇక్కడ ఉంటున్న వారందరూ శుభ్రతను పాటిస్తూ మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలని అన్నారు. సంస్థలో ఆదరణ పొందుతున్న పిల్లలు కొంతమంది పాఠశాలకు వెళ్లడం ఎంతో అభినందనీయమని అందుకు సింహాద్రి ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కందే ప్రాణ మిత్రులైన వై.దాసు, ఎం.నరేష్,పి.మార్టిన్, కే.ఏసురత్నం, ఎం.మల్లికార్జున్, జి.కిషోర్,జి.దివాకర్, మీకోసం సేవా సంస్థ అధ్యక్షులు శ్రీనివాసులు ఆవులమంద, టైం టు హెల్ప్ అధ్యక్షులు నందిపాటి రమేష్, గుడ్ మాన్ ట్రస్ట్ అధ్యక్షులు సోమిశెట్టి బ్రహ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేయడం సిగ్గు చేటు...!

**మంత్రి అనుచరులను అరెస్టు చేయాలి..!**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆలూరు అసెంబ్లీ కో-ఆర్డినేషన్ సభ్యులు**

**చిప్పగిరి లక్ష్మీనారాయణ**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 22 సీమకిరణం** కర్నూలు జిల్లా,ఆలూరు నియోజకవర్గం,ఆస్పరి మండల కేంద్రంలోని గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను న్యూస్ కవరేజ్ చేస్తున్న ఆస్పత్రి ఆంధ్రజ్యోతి విలేకరి శివ కేశవ్ పై దాడి చేసిన మంత్రి అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆలూరు అసెంబ్లీ కో-ఆర్డినేషన్ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు.



శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో పత్రికా సంఘాలా నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి,ఆలూరు అసెంబ్లీ కో-ఆర్డినేషన్ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అంబేద్కర్ కూడలిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేయడం సిగ్గుచేటని నియోజకవర్గంలో జరుగుతున్న అరాచకాలపై వార్తలు రాస్తే దాడులు చేయడం హీనమైన చర్యగా భావిస్తూ,ఈ దాడులను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఏపీయూడబ్ల్యూజే నిరసన కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకపోవడం ఎంతో బాధిస్తోందని అన్నారు.

## విజన్ లో ఘనంగ గణిత దినోత్సవం

**యాడికి డిసెంబర్ 22 సీమకిరణం :** మండలంలోని విజన్ హై స్కూల్ నందు విజన్ యాజమన్యం మరియు విద్యార్థుల సమక్షంలో శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు వివరిస్తూ ఈయన గణితంలో 3900 సిద్ధాంతాలను రాశారని గణిత రంగంలో భారత దేశ కీర్తిని ఇనుమడింప జేశారని



విద్యార్థులకు తెలియజేశారు. ఆయన జయంతి సందర్భంగా విద్యార్థులకు గణితం లో క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజమండ్రి 5వ వార్డు 'గుడ్ మార్నింగ్' కార్యక్రమంలో...
# అధికారుల నిర్లక్ష్యంపై ఎంపీ భరత్ ఆగ్రహం

**రాజమహేంద్రవరం డిసెంబరు 22సీమకిరణం:**

రాజమండ్రి నగరంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న చిరు వ్యాపారులకు న్యాయం చేయకుంటే ఎలా అని మెప్మా అధికారులపైన, శానిటేషన్ విషయంలో ఆర్ఎంసీ సంబంధిత శాఖ అధికారులపైనా రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని 5వ వార్డు నందం గనిరాజు సెంటర్ వద్ద నుంచి ప్రారంభమైన 'గుడ్ మార్నింగ్' కార్యక్రమంలో ఎంపీ భరత్ పాల్గొన్నారు. కంబాల పేటలో పలువురు చిరు వ్యాపారులు తాము లోన్ కు దరఖాస్తు చేసుకుని సంవత్సరం కావస్తున్నా ఇప్పటి వరకూ మంజూరు కాలేదని ఎంపీకి మొరపెట్టుకున్నారు. దీంతో ఎక్కడ జాప్యం జరుగుతోందని మెప్మా రవిశంకర్ కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఒక దశలో సదరు అధికారిపై అసహనం వ్యక్తం చేశారు. సంవత్సర కాలంగా చిరు వ్యాపారులకు రూ.10 వేలు లోన్‌ఇప్పించకుంటే..మీరెందుకు, సెలవు పెట్టేయండని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వెంటనే ఎస్బీఐ చీఫ్ మేనేజర్ కు ఫోన్ చేసి చిరు వ్యాపారులు 30 మంది లోన్ల కోసం దరఖాస్తు





చేసుకుంటే ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. వెంటనే వారందరికీ రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. కంబాల పేట ఏరియాలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం పట్ల ఆర్ఎంసీ శానిటేషన్ సిబ్బందిపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపైకి మురుగు నీరు పొంగిపొర్లుతున్నా పట్టించుకోరా అని ప్రశ్నించారు. శానిటరీ మేస్త్రీని ఉద్దేశించి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెండ్ చేయమని చెబుతా..ఆ తరువాత నీ ఇష్టం అని మండిపడ్డారు. మీ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడటం తప్పు కదా..విధుల నిర్వహణలో బాధ్యతతో ఉండాలి కదా అని సుతిమెత్తగా మందలించారు. మరోసారి ప్రజల నుంచి డ్రెయినేజీల సమస్య ఫిర్యాదు రాకుండా తక్షణమే పనులు ప్రారంభించమని ఎంపీ ఆదేశించారు. మున్సిపల్ మార్కెట్ లో వ్యాపారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డు సచివాలయం నుంచి వాటర్ లీకేజీ అవుతున్న విషయాన్ని పలువురు ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు.

సీమకిరణం
శనివారం 23 డిసెంబర్, 2023

# ఏసీబీ వలకు చిక్కిన అవినీతి ఎలక్ట్రికల్ చేప

**రైతు పొలంలో బోర్ కోసం లంచం డిమాండ్**

**రూ 70 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎలక్ట్రికల్ సబ్ ఇంజనీర్ ప్రసాద్**

**మండపేట డిసెంబర్ 22సీమకిరణం :** మారేడుబాక విద్యుత్ సబ్ స్టేషన్ లో పనిచేసే సబ్ ఇంజనీర్ ప్రసాద్ ఏసీబీ వలలో శుక్రవారం పట్టుబడ్డారు. అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య



చెప్పిన కథనం ప్రకారం దుళ్ళ గ్రామానికి చెందిన ముల్లపూడి శ్రీనివాసరావు తన మామయ్య ముత్యాల గోపాలకృష్ణకు గ్రామంలో వ్యవసాయ భూమి ఉంది. నీటిపారుదల సౌకర్యం లేకపోవడంతో తన మామ పంట పొలంలో బోర్ వేయడానికి విద్యుత్ అధికారులను ఆశ్రయించారు. వీటికి సంబంధించిన ఎస్టిమేషన్ వేయడానికి దరఖాస్తు ప్రాసెస్ చేయడానికి సబ్ ఇంజనీర్ ప్రసాద్ 70000 రూపాయలు లంచం అడగడం జరిగింది. నెలలు గడుస్తున్న ఎస్టిమేషన్ స్లిప్ ఇవ్వకపోవడంతో ఈ విషయాన్ని రాజమండ్రి ఏసీబీ అధికారులకు రైతు శ్రీనివాస్ ఫిర్యాదు చేయడం జరిగింది. అడిషనల్ ఎస్పీ సౌజన్య పథకం ప్రకారం శుక్రవారం శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఏసీబీ అధికారులు సబ్ స్టేషన్ వద్ద మాటు వేశారు. ముందుగా రూపొందించిన పథకం ప్రకారం ముళ్ళపూడి శ్రీనివాసరావు 70000 రూపాయల నగదు సబ్ స్టేషన్ లో ఉన్న సబ్ ఇంజనీర్ ప్రసాద్ కు అందజేశారు. వెంటనే ఆయన తన డైరీలో ఆ నగదు పెట్టుకోవడం జరిగింది. ఊహించని రీతిలో మెరుపు దాడి చేసిన అడిషనల్ ఎస్పీ సౌజన్య రెడ్ హ్యాండెడ్ గా లంచం తీసుకున్న ప్రసాద్ ను డబ్బుతో సహా పట్టివేశారు. ఈ సంఘటన మండపేటలో సంచలనం రేకెత్తించింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ సౌజన్య మాట్లాడుతూ ప్రజల పనులను అధికారులు డబ్బులు లేకుండా నిస్వార్ధంగా చేపట్టాలని ఈ విధంగా స్వార్ధ బుద్ధితో లంచం తీసుకుంటే శిక్షకు గురవుతారని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ కార్యాలయాలు అన్ని జిల్లాల్లో ఉన్నాయని ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే ముందుగా తమను ఆశ్రయించాలని ఆమె కోరారు. సబ్ ఇంజనీర్ ప్రసాద్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ ఏసీబీ దాడిలో ఇన్స్పెక్టర్లు వాసుకృష్ణ, సతీష్ , శ్రీనివాస్ ఎస్సై విల్సన్ ఏసీబీ సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టు పై దాడి అమానుష చర్య

**ఆలూరు/హొళగుంద డిసెంబర్ 22సీమకిరణం:** ఆస్పరిలో జర్నలిస్ట్ శివకేశావ్ పై దాడి చేయడం అమానుష చర్య అని ఏపిడబ్ల్యుజెఎఫ్ తాలుకా అధ్యక్ష,కార్యదర్శి రామ్ మోహన్



రాజు,కృష్ణ అన్నారు.శుక్రవారం ఆలూరు ఏపియుడబ్ల్యుజెఎఫ్ ఆధ్వ ర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా ఆస్పరి మండలంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తున్న దృశ్యాన్ని చిత్రీక రిస్తున్న ఆంధ్రజ్యోతి పత్రిక జర్నలిస్టు శివకేశావ్ పై మంత్రి అనుచరులు దాడి చేయడం అమానుష చర్య అన్నారు.సుప్రీం కోర్టు అదేశాలున్న జర్నలిస్ట్ లపై దాడి చేయడం పోలీసుల వైఫల్యం అన్నారు.ఇప్పటికైనా దాడి చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని మరల పునరావృతం కాకుండా ప్రభుత్వం,పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ గా ఆలూరు తాలుకా కమిటీ డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జగదీష్ రెడ్డి,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## చిలమత్తూరు వైస్సార్సీపీ పార్టీ లో అసమ్మతి వర్గాలను

# ఐక్యం చేసేది ఎవరు..?

**గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టేది ఎవరు..?**

**ఎటువైపు వెళ్లాలో తెలియక తలలు పట్టుకుంటున్నా కార్యకర్తలు**

**చిలమత్తూరు డిసెంబర్ 22 సీమకిరణం :** ఎన్నికల సమయం సమీపిస్తున్న హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం లో గ్రూపు రాజకీయాలు ఇంకా




కొనసాగుతున్నాయి అనడానికి గురు వారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వై, యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ను ఆ పార్టీ నాయ కులు వేరు వేరు గా జరిపిన విధానం చుస్తే అర్ధం అవుతుందని మండల ప్రజలు చర్చిచుకుంటున్నారు, మండలం లో గత కొంత కాలం గా అంతర్గతంగా ఉన్న గ్రూపు రాజకీయాలు తార స్థాయికి రాకుండా ఉంటే బాగుంటుంది అని,ముఖ్య మంత్రి వై యస్, జగన్మోహన్ రెడ్డీ ఒక వైపు 175నియోజకవర్గలకు 175 సీట్లు గెలవాలని అందుకు అందరూ కలసి పనిచేయాలని వ్యూహాలు రచిస్తూ అంత తనై కష్ట పడుతుంటే మండలంలో మాత్రం వైస్సార్సీపీ పార్టీ నాయకులు రెండు, మూడు గ్రూప్లుగా విడిపోయరని, ఒక నాయకుడు ఒక వర్గం ను వెంట పెట్టుకుని, మరో నాయకుడు ఒక కార్యకర్తలు వర్గాన్ని వెంట పెట్టుకుని మండలంలో జరిగే వైస్సార్సీపీ పార్టీ ప్రభుత్వం కు సంబందించిన కార్యక్రమలు చేస్తున్నారని,మండలం లో ప్రజలు చర్చిచుకుంటున్నారు, ఒకప్పుడు మండలంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉండేది,ఇలాంటి సమయం లో కూడా ఒంటి చేతితో వైస్సార్సీపీ పార్టీ ని గెలిపించి మండలం లో వైస్సార్సీపీ పార్టీ జండా ను రేపరేపాలిడించిన రాజకీయ కురువృద్దులు ఒక వైపు, నూతనంగా రాజకీయాలలో అడుగేసి గెలిచి ఎదుగుతున్న నాయకులు ఒక వైపు, ఇలా ఒకప్పుడు ఒకే పార్టీ లో ఇద్దరు కలసి పని చేసిన వ్యక్తులు కలవాలని మనుసులో ఉన్న కలవలేకున్నారని , ఇద్దరు కలసి పని చేసి పార్టీ ని గెలిపించాలని,వైస్సార్సీపీ కార్యకర్తలుకోరుకుంటున్నరు, ఇక నైనా నియోజకవర్గం స్థాయిలో ఉన్న వైస్సార్సీపీ పెద్దలు, చిలమత్తూరు మండలం వైస్సార్సీపీ పార్టీ నాయకులు కు ఏమి కావాలో ఏమి వద్దో గ్రూపులకు కారణం ఏమిటో ప్రత్యేక శ్రద్ద చూపి అసమ్మతి వర్గాలను ఐక్యం చేయాలనీ, గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టాలని, వైస్సార్సీపీ పార్టీ అంటే ఒక కుటుంబం అని అందరూ ఒక్కటే అని అందరూ కలసి వైస్సార్సీపీ పార్టీ కి పని చేసేలా అందరిని కలిసి రాబోవు2024 ఎన్నికలలో హిందూపురం నియోజకవర్గం లో వైస్సార్సీపీ పార్టీ జండా ఏగర వేయాలనీ పార్టీ అధిష్టానం నియమించిన ఎం ల్ ఏ అభ్యర్ధి ని గెలిపించుకోవాలని మండల వైస్సార్సీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పార్టీ పెద్దలను కోరుకుంటున్నారు.

# ప్రైవేట్ నర్సింగ్ హోం లలో ఆకస్మిక తనిఖీలు





**గుంతకల్లు డిసెంబర్ 22 సీమకిరణం :** డీ.పీ.ఎం.వో ఎన్.హెచ్.ఎం డాక్టర్ ఎం.రవి శంకర్ గుంతకల్లు మునిసిపల్ కార్యాలయం లో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ యొక్క వీడియో కాన్ఫరెన్స్ కి హాజరయ్యారు. మధ్యాహ్నం కాన్ఫరెన్స్ ముగిసిన పిమ్మట సాయి కృష్ణ నర్సింగ్ హోం మరియు స్వప్న నర్సింగ్ హోం ని డెమో సెక్షన్ తో పాటు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా హాస్పిటల్ లో స్కానింగ్ మిషీన్ కి సంబందంచిన సర్టిఫికేట్ లు , స్కానింగ్ చేయడానికి గవ్నమెంట్ పర్మిషన్ సర్టిఫికేట్ లు, డాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్, పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్, అబర్శను చేసిన వాటికి తగిన కారణాలు ఉన్నాయా , లేదా అని పరిశీలించారు. ఇందులో భాగంగా డాక్టర్ తిలక్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ని తనిఖీ చేసారు. రికార్డ్స్ అన్ని పరిశీలన చేసి ఆరోగ్య సేవలు మరింత మెరుగు గా అందించడానికి తగిన సూచలనలు,సలహాలు అందించారు.

## యువగళం - నవశకం సభకు...

# తరలివచ్చిన జన సునామి

**ముగింపు సభచూసిన ముఖ్యమంత్రికి మంత్రులకు మైండ్ బ్లాక్ అయింది**

**పరిణీతి చెందిన రాజకీయ నాయకుడిగా లోకేష్ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ**

**కాకినాడ /జగ్గంపేట డిసెంబర్ 22 సీమకిరణం :** రాష్ట్ర బంగారు భవిష్యత్తును కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా పోలేపల్లిలో నిర్వహించిన నవశకం బహిరంగ సభ జనసునామీని సృష్టించిందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఆర్టీసీ బస్సులు ఇవ్వకుండా అడ్డుకున్న వాహనాలను అడ్డుకున్న రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ ఏది దొరికితే అది ఎక్కి రాష్ట్రం నలుమూలల నుంచి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలిరావడంతో సభా ప్రాంగణం అశేష జన వాహినితో కిక్కిరిసిపోయిందని చెప్పారు. కుప్పంనుండి విశాఖపట్నం వరకు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని ముగింపు సభలో ప్రసంగించిన తీరు చూస్తుంటే లోకేష్ ఒక పరిణితి చెందిన రాజకీయ నాయకుడిగా తయారయ్యాడన్నారు. నవ శకం ముగింపు సభకు వచ్చిన జనాన్ని చూసి ముఖ్యమంత్రికి మంత్రులకు మైండ్ బ్లాక్ అయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.



జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాలు 8 నెలల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కు నెట్టారని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, విజనరీ తో సంపద సృష్టించి రేపు రాబోయే టిడిపి పరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా రంజిక పథకాలను అందిస్తామన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ , యువ నేత నారా లోకేష్ వంటి మహామహులు ఈ సభకు హాజరు కావడంతో చరిత్రలో ఇంతకుముందు జరగని రీతిలో యువగళం-నవశకం బహిరంగ సభ పూర్తిస్థాయిలో విజయవంతం అయిందన్నారు. టిడిపి, జనసేన అధినేతలు సూచించిన విధంగా ఇరు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో విషయాలపై చర్చించి, ఉమ్మడి ప్రణాళికతో ముందుకు వెళ్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పతనమే లక్ష్యంగా ఇరు పార్టీలు ఉమ్మడి నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పై వ్యతిరేకత ఉంటే ఎమ్మెల్యేల మారుస్తున్నారని వై నాట్ 175 అంటూ మేకపోతు గంభీర్యం ప్రదర్శించిన జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడిగా 160 సీట్లు సాధిస్తాయని జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, రేఖ బుల్లి రాజు, పైడిపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో లోక జ్ఞానాన్ని

# సంపాదించవచ్చు

**ఏకాగ్రతతో చదివితే ఉన్నత శిఖరాలకు అందుకోవడం సాధ్యం**

**మోటివేషన్ స్పీచ్ ద్వారా విద్యార్థులకు లాయర్ పవన్ అవగాహన**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 22 సీమకిరణం :** చదువు తో లోక జ్ఞానాన్ని సంపాదించవచ్చని,ఏకాగ్రతతో చదివితే ఉన్నత శిఖరాలకు అందుకోవడం సాధ్యం





అవుతుందని విద్యార్థులకు లాయర్ పవన్ అవగాహన కల్పించారు.శుక్రవారం మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు చదువుపై మెలుకువలను సూచనలను ఇస్తూ మోటివేషన్ స్పీచ్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు బోధన చేసే సమయంలో ఉపాధ్యాయులకు, విద్యార్థుకు ఏకాగ్రత అవసరం అన్నారు. విద్యార్థులకు ఏ రూ పంలో బోధన అర్థమవుతుందో తెలుసుకొని,ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు.మనం జీవితంలో ఎదగాలంటే ప్రతి ఒక్కరూ ఒక నిర్దిష్టమైన గోల్ సాధించాలంటే సమయపాలనతో తమ గోల్కు విలువ ఇచ్చి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నించాలన్నారు. విద్యార్థులు పాఠశాలకు ఎందుకు వెళుతున్నాము...? మనం భవిష్యత్తులో ఏమి చేయాలి..?అనే ఆలోచన ప్రతి ఒక్క విద్యార్థికి కూడా మనసులో బలంగా ఉండేలా చూసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుపై మెలకువలు పాటించిన వారు ఎన్నో ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలను సాధించారన్నారు. విద్యార్థులందరూ కూడా చదువుపై ఏకాగ్రత పాటించి రాణించాలని కోరుతున్నామన్నారు.ఎంఈఓ బాల నాయుడు,హెచ్ఎం పెద్ద నాగన్న,యాసీన్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

**జనవరి 15 లోపు పూర్తి చేయకపతే చర్యలు తీసుకుంటాం..!**

**డివిజన్ హౌసింగ్ అధికారులు**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 22 సీమకిరణం** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి పేద పేదవాడికి ఇల్లు ఖచ్చితంగా ఉండాలనే ఉద్దేశంతో జగనన్న కాలనీలను ఏర్పాటు



చేసి కాలనీలోని ఇంటి నిర్మాణాల ను చేపట్టిందని హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రమైన చిప్పగిరి జగనన్న కాలనీలో హౌసింగ్ ఈఈ ప్రభాకర్, డిఈ ఆదినారాయణ లు ఎంపీడీవో సివి కొండయ్య,మండల హౌసింగ్ ఏఈ భవ్య ఆధ్వర్యంలో హౌసింగ్ నిర్మాణాలను అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇల్లు కట్టుకునే లబ్ధిదారులందరికీ కూడా పూర్తి అవగాహన కల్పించి,హౌసింగ్ నిర్మాణ బిల్లులు ఎప్పటికప్పుడు అందేలా చూసుకునే బాధ్యత మీపై ఉందన్నారు.జిల్లా కలెక్టర్ సృజన ఆదేశాల మేరకు జనవరి 15 2024 నాటికి ఇంటి నిర్మాణాలు వందకు వందశాతం పూర్తి చేసే బాధ్యత తమపై ఉందని సూచించారు.ఇంటి నిర్మాణాలను వేగవంతంగా నిర్మించడం కోసం అనుగుణంగా హౌసింగ్ మెటీరియల్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు.నిర్మాణాలలో నాసిరకానికి తావు లేకుండా చూసుకోవాలన్నారు. సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ లపై ప్రభుత్వం కవ్వింపు చర్యలు మానుకుని

# జీతాల పెంపుపై దృష్టి సారించాలి

**హొళగుంద డిసెంబర్ 22 సీమకిరణం:** అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 11 వ రోజుకు చేరుకుంది. ఆలూరులో స్థానిక బస్టాండ్ వద్ద సిఐటియు నారాయణస్వామి విద్యార్థి సంఘం




నాయకులు షాకీర్ మైన గోపాల్ ఆధ్వర్యంలో అరగంట పాటు రాస్తా రోకో చేపట్టారు.భారీగా వాహనాలు నిలబడి ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. అనంతరం దీక్షా శిబిరం వద్ద సిఐటియు సంఘాల ఆధ్వ ర్యంలో జరిగిన సభలో సిఐటియు నాయకులు మాట్లాడుతూ గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి ఏమాత్రం కూడా చలనం లేదని వారు తెలిపారు. ప్రభుత్వం మంత్రుల ద్వారా చర్చలు జరిపి అసలు జీతాలు పెంచే విషయం మాట్లాడకుండా చిన్న చిన్న కోరికలు తీర్చుతామని జీతాలకు సమయం ఇవ్వాలని కోరడం వారి చేతగానితనానికి నిదర్శనమని వారు తెలిపారు. సమ్మె చేస్తున్నది జీతాల కోసం తప్ప వేరే విషయం కాదని వారు తెలిపారు. ఒక ప్రక్క ధరలు పెరిగాయని పెరిగిన ధరలతో కుటుంబాలను ఎలా పోషించు కుంటారని తెలిపారు. గత ఆరు నెలలుగా ప్రభుత్వానికి జీతాలు పెంచమని జగన్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలని తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని కోరుతూ వినతి పత్రాలు ,ధర్నాలు, రాస్తారోకోలు చేసిన ప్రభుత్వానికి చలనం కలగలేదని తప్పనిసరి పరిస్థితులలో సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని వారు తెలిపారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం జీతాలు పెంచడంపై దృష్టి సారించి ముఖ్యమంత్రితో చర్చలు జరిపి జీతాలు పెంచాలని వారు తెలిపారు. ఇప్పటికే పలు పార్టీలు అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపాయని ఈనెల 25 వరకు ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని లేదంటే సమ్మె ఉధృతం చేయడానికి పార్టీలు నిర్ణయించాయని ప్రత్యక్ష ఆందోళన లకు సిద్దమౌతాయని తద్వారా జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రి కార్మిక సంఘాల ద్వారా జీతాలు పెంచడంపై చర్చలు జరిపి తమ న్యాయమైన కోరికలు తీర్చి సమ్మె ను విరమింప చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు , ఆయాలు,పెద్ద ఎత్తున అంగన్వాడీలు హాజరయ్యారు.

# జై భారత్ నేషనల్ పార్టీ స్థాపించిన జేడీ లక్ష్మీనారాయణ

**కావలి డిసెంబర్ 22 సీమకిరణం.** కావలి పట్టణంలోని పెన్షన్ హౌస్ నందు వర్చువల్ విధానంలో మాజీ సిబిడి డైరెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జై భారత్ నేషనల్ పార్టీ స్థాపన లోగోను ఆయన శుక్రవారం విజయవాడ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు కావలి పట్టణంలోని జెడి ఫౌండేషన్ కన్వీనర్ మాకినేని అరుణ ఆధ్వర్యంలో జెడి ఫౌండేషన్ సభ్యులు పార్వతీ శంకర్ బి .సునంద, సిద్ది ప్రతాప రెడ్డి, అంజలి, పద్మ, రాజేశ్వరి గోపికృష్ణ, పొప్పోప నాగేశ్వరరావు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో జూమ్ సమావేశము ను వీక్షించారు. అలాగే జెడి లక్ష్మీనారాయణ కు మాకినేని అరుణ ఆధ్వర్యంలో జెడి ఫౌండేషన్ సభ్యులు మద్దతు తెలిపారు. అనంతరం వ్యక్తకు లు మాట్లాడుతూ ఎంతో నిబత్తత తో తన విధులను నిర్వహించిన జేడీ లక్ష్మీనారాయణ పేదల బడుగు బలహీన వర్గాల ఉపయోగపడే విధంగా జెడి ఫౌండేషన్ స్థాపించి ఎంతో మందిని ఫౌండేషన్ ద్వారా ఆదుకున్నట్లు తెలిపారు. అలాగే ఇది ఇక్కడ తో ఆగిపోకుండా ప్రజలకు సేవ చేసేందుకు మరో ముందడుగు వేసి జై భారత్ నేషనల్ పార్టీ స్థాపిస్తున్నట్లు ఈ పార్టీని ప్రతి ఒక్కరు సహకరించి పార్టీని బలోపేతం చేయాలని ప్రజలందరికీ ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల కృషి చేసేందుకు ప్రతి ఒక్కరు పోరాడాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖ సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా గణిత శాస్త్ర వేడుకలు









**విశాఖపట్నం డిసెంబర్ 22 సీమకిరణం :**

ప్రముఖ గణితశాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం విశాఖపట్నంలోని గాజువాకలో సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా జాతీయ గణిత శాస్త్ర వేడుకలు జరిగాయి దాదాపు 350 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ ప్రాజెక్టులను రూపొందించి తల్లితండ్రులకు వివరించారు బెంగళూరులోని ప్రధాన కార్యాలయం నుంచి ఆన్లైన్లో వివిధ పోటీలు నిర్వహించారు సంస్థ చైర్మన్ వాస శ్రీనివాస్ డైరెక్టర్ వాస మాధవి ప్రిన్సిపల్ జి భారతి వైస్ ప్రిన్సిపల్ ఆర్ఎస్ శెట్టిల నేతృత్వంలో కోఆర్డినేటర్ దివ్య ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు ఈ ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. బీహెచ్ఈఎల్ సంస్థ పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేసింది.

# కావలిలో రౌడీ మూకాలను ఏరి వేస్తాం

**ముసునూరు ఘటన నన్ను చాలా కలచివేసింది**

**హంతకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు**

**హంతకులకు మా పార్టీకి ఎటువంటి సంబంధం లేదు**

**అది వారి వ్యక్తిగత ఆస్తి తగాదాలు**

**బాధితులకు న్యాయం చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటాం**

**కావలి డిసెంబర్ 22 సీమకిరణం :** నెల్లూరు జిల్లా కావలి మున్సిపాలిటీ లోని ముసునూరు లో జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో సురేష్ అనే వ్యక్తి మృతి చెందగా మరో నలుగురు పరిస్థితి విషమంగా ఉండటంతో నెల్లూరుకి తరలించారు. విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి ఏరియా ఆసుపత్రికి చేరుకొని పోస్టుమార్టం వద్ద ఉన్న మృతి చెందిన సురేష్ మృతదేహాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం బాధితులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ ఆర్సిపి 34 వ ఇంచార్జ్ పుల్లా శ్రీనివాసుల రెడ్డి సమీప బంధు సుబ్బారెడ్డి కి సురేష్ మరికొందరు కి ఆర్థికపరమైన లావాదేవీలు ఉన్నాయని ఈ విషయంలో పోలీస్ స్టేషన్లో కూడా కేసులు జరుగుతున్నాయని విషయం తమ దృష్టికి రాగానే పరిష్కరించి బాధ్యతలకు న్యాయం చేయాలని తెలిపామని చెప్పారు. కానీ ముసునూరు గ్రామంలోనే గడపగడపకు తిరుగుతున్న సమయంలో సోషల్ మీడియాలో ఈ వార్త చూసి దుర్భాంతికి గురయ్యానని చెప్పారు. విషయం తెలిసిన మరుక్షణం కావలి ఏరియా హాస్పిటల్ కి వచ్చి క్షతగాత్రులకు జరిగిన అన్యాయాన్ని అడిగి తెలుసుకున్నామని తెలిపారు. సురేష్ అనే వ్యక్తి మృతి చెందాడు అనే విషయం నన్ను కలచి వేసిందని మరికొందరు పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరుకి తరలించారు అన్న విషయం డాక్టర్ ద్వారా తెలుసుకున్నానని చెప్పారు.. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఆదేశించారు. ప్రశాంతమైన కావలిలో ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని ,ఈ ఘటనలో మా పార్టీకి ఎటువంటి సంబంధం లేదని దోషులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని బాదిత కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. వారికి ఎప్పుడు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కావలిలో రౌడీయిజం పై ఉక్కు పాదం మోపుతున్నామని చెప్పారు. ఇటువంటి సంఘటనలు మరల జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు ఆదేశాల జారీ చేశారు. ఈ సంఘటనలో మా పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే వారి మీద కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.







# సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె ఉధృతం

**మానవహారం నిర్వహించి నిరసన**

**సమాన పనికి సమాన వేతనం కోసమై చేస్తున్న సమ్మె మూడవ రోజుకు..**

**కాకినాడ రూరల్ డిసెంబర్ 22 సీమకిరణం :** రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె కాకినాడలో మూడవ రోజుకి చేరుకుంది. ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ప్రతిపక్షహోదాలో పాదయాత్ర సందర్భంగా జగన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేస్తానన్న హామీని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 4 నెలల పెండింగ్ వేతనాలు తక్షణం చెల్లించాలని, పీఎఫ్, ఈ.ఎస్.ఐ అమలుచేయాలని నినాదాలు చేశారు. మానవహారం సందర్భంగా పోలీసులు నిరోధించే ప్రయత్నం చేయగా పోలీసులు, ఉద్యోగులు మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ కలుగజేసుకొని శాంతియుతంగా సమ్మె పోరాటాన్ని నిర్వహిస్తున్న ఉద్యోగులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించవద్దని పోలీసులకు హితవుపలికారు. రాష్ట్ర ప్రభుత్వంతో న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాజ్యాంగం ప్రకారం పోరాడుతున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడాలని, తక్షణం ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటియు అనుబంధ సంఘాలను, అఖిలపక్ష కార్మిక సంఘాలను కలిపి సమ్మె ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈరోజు సమ్మెసిబిరానికి ఏపీ అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి, యూటీఫ్ నగర నాయకులు రమణ, ధర్మరాజు, మహేష్, రవి శ్రీనివాస్, ఎం.ఈ.ఓ సంఘం నాయకులు పి.కృష్ణవేణి, ఎన్.గణేష్ బాబు, కె.వెంకటేశ్వరరావు, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లూరి వెంకటేశ్వరులు మాట్లాడి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ నాయకులు ఎం.చంటిబాబు, ఏ.లోవరాజు, నారాయణ, గంగాధర్, నాగమణి, సుబ్రమణ్యం, తారక్ తదితరులు పాల్గొన్నారు.





# పేద విద్యార్థికి సైకిల్ సమకూర్చిన రెడ్ క్రాస్

**మాజీ కౌన్సిలర్ నందనవనం సీతాలక్ష్మి వితరణ**

**కావలి డిసెంబర్ 22 సీమకిరణం** పేద ఇంజనీరింగ్ విద్యార్థికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సైకిల్ బహుకరించారు. శుక్రవారం రెడ్ క్రాస్ భవనంలో స్థానిక వాయినందనప్రెస్ వీధికి చెందిన గంగినపల్లి వెంకటలోకేష్ కుమార్ అనే ఇంజనీరింగ్ విద్యార్థికి స్థానిక మాజీ కౌన్సిలర్, రెడ్ క్రాస్ సభ్యురాలు నందనవనం సీతాలక్ష్మి స్వీయ నిధులతో ఈ సైకిల్ ను సమకూర్చారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ, నందనవనం సీతాలక్ష్మి స్థానిక పేదల ఇబ్బందులను గమనిస్తూ, అవసరమైన వారికి తన కుటుంబసభ్యులు, ఇతరుల సహకారంతో సహాయం చేస్తుంటారని అన్నారు. గతంలో గుంజి రమణమ్మ అనే నిరాధార మహిళకు ఇల్లు కట్టించి, రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ వి కె శీనాయక్ ద్వారా అందజేశారని, పలువురు దివ్యంగులకు వాటర్ బెడ్, మూడు చక్రాల సైకిల్, పేద మహిళలకు కుట్టు మిషన్లు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందజేశారని అన్నారు. ఆమె స్ఫూర్తితో రెడ్ క్రాస్ సభ్యులు తమ పరిసరాలలో ఉండే బాధితులను గుర్తించి ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, మంగళగిరి వేణుగోపాలరావు, హోమ్ గార్డ్ శ్రావణ్ కుమార్, బి యస్ ప్రసాద్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



## యువ గళం ముగింపు సభ విజయవంతం చూసి...

# జగన్‌రెడ్డి వెన్నులో వణుకు.యార్లగడ్డ సుచిత్ర

**కృష్ణా బ్యూరో డిసెంబర్ 22 సీమకిరణం :** విజయవాడ జిల్లాపార్టీ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువ గళం పాదయాత్రకు జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన వెనకడుగు వేయకుండా 3132 కిలోమీటర్లు, 226 రోజులు, 97 నియోజకవర్గాలు, 70 సభలతో ముందుకు సాగిందని, పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు నీరాజనాలు పట్టారని, కష్టాలలో ఉన్న ప్రజలకు భరోసా కల్పిస్తూ, యువతకు ధైర్యం చెబుతూ లోకేష్ అనుకున్న గమ్యం చేరుకున్నారన్నారు. పాదయటీ ముగింపు సభకు కూడా జగన్ రెడ్డి ప్రభుత్వం పరిమిషన్ ఇవ్వకుండా ఆటంకాలు సృష్టించి నీచ రాజకీయాలకు తెరలేపింది అన్నారు. అయినా పసుపు సైన్యం, మహిళలు ఎక్కడ తగ్గకుండా అనుకున్న దానికంటే రెట్టింపుగా జనసంద్రం పోటెత్తిందన్నారు. పాదయాత్రలో హామీ ఇచ్చిన వాగ్దానాలను తప్పక నెరవేర్చే బాధ్యత లోకేష్ తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. లోకేష్ ని ఎగతాళి చేసిన నోర్లు మూతపడ్డాయి అన్నారు. తెలుగుదేశం పార్టీ-జనసేన కలయికను రాష్ట్ర ప్రజల స్వాగతించారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర ప్రజల భవిషత్ కోసం రెండు పార్టీలు కలిసి పనిచేస్తాయని,ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని చెప్పడం శుభపరిణామం అన్నారు. ఒక్క అడుగుతో ప్రారంభమైన పాదయాత్ర కోట్ల మంది ప్రజానీకం అడుగులతో ముందుకు సాగుతూ, ప్రజల మన్ననలను పొందుతూ, తెలుగుదేశం పార్టీని ఆదరిస్తూ సాగిందన్నారు. జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలను ఎదుర్కొంటూ సాగనిస్తే పాదయాత్ర లేకపోతే దండయాత్రగా లోకేష్ ముందుకు సాగుతున్నారు . వైసీపీ పేటీఎం బ్యాచులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన పసుపు సైన్యం కదం తొక్కి ముందుకు సాగిందన్నారు. యువ గళం ముగింపు సభ చూసి జగన్ రెడ్డి తాడేపల్లి కొంపలో ఎన్ని టీవీలు పగిలయో ఊహించుకోవాలని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి ప్రసంగానికి, లోకేష్ ప్రసంగానికి తేడా రాష్ట్ర ప్రజల గమనించారన్నారు. బాధ్యత కలిగిన నాయకుడు లోకేష్ ని, ప్రజల సమస్యలను అడ్రస్ చేస్తూ వాటిని పరిష్కరించే విధంగా హామీ ఇచ్చారని, కానీ జగన్ రెడ్డి సభల్లో ఎంతసేపు తెలుగుదేశం పార్టీని, జనసేన ని తిట్టడానికి, ఏబీఎన్, టీవీ 5, ఈ టీవీ చానల్స్ మీద ఏడవడానికి తప్ప రాష్ట్ర ప్రజలకు ఉపయోగ శూన్యం అన్నారు. నభూతో న భవిషత్ అన్న చందంగా యువ గళం ముగింపు సభ జరగడం మా అందరికీ ఆనందంగా ఉందని, అటువంటి సభలో మేము పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. యువ గళం ముగింపు సభ కాదని,జన గళం గా మారి సైకో జగన్ రెడ్డి పై యుద్ధం ప్రారంభం అయింది అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో పనిచేసి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ లను అధికారంలోకి తీసుకువచ్చి, సైకో జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టాలని రాష్ట్ర ప్రజలను కోరారు. ఈ సమావేశం లో పెనమలూరు నియోజకవర్గ తెలుగుమహిళ ఆదక్షురాలు మెడసాని రత్నకుమారి పాల్గొన్నారు.




## జాతీయ గణిత శాస్త్రవేత్త,శ్రీని వాసరామానుజం,

# జయంతి కార్యక్రమం

**కావలి డిసెంబర్ 22 సీమకిరణం :** విశ్రాంత ప్రధానోపాధ్యాయిని స్వర్గీయ శ్రీమతి బీవీ రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, ఏం వి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానూజన్ జయంతి సంధర్భము గా శుక్రవారం కేంద్రప్రభుత్వం జాతీయ గణిత దినోత్సవం గ ప్రకటించిన నేపద్యంలో కావలి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, మరియు, కావలి మునిసి పల్ పాఠ శాల, పాతూరు నందు శ్రీ వాస రామానూజన్ జాయంతి కార్యక్రమం, ఘనంగా నిర్వహించరు. తదుపరి విద్యార్థులకు, ప్రతిభపాటవ పోటీలు నిర్వహించడమైనది, వక్తలు మాట్లాడుచు.. రామానుజమ్ తమిళనాడు లో జన్మించారని, గణిత శాస్త్రంనకు వన్నె తెచ్చారని, బాల్యం నుండి గణితం లో మక్కువ చూపారని,ఎన్నో పరిశోధనలు చక్కగా చేశారని,అలాగే సేనాప్సిస్ అఫ్ ఎలిమెంటరీ రిజల్ట్స్ ఇన్ ప్యూర్ అప్లైడ్ మెథ మేటిక్స్ అనె అంశాన్ని సవిరంగ వివరించారని తెలిపారు. విద్యార్థులు, రామానుజం గురించి, మరియు గణితంమీద అవగాహన పెంచుకోవాలని, తెలిపారు. వివిధప్రతిభా, పాఠవ పోటీలలో వేజేతలైన విద్యార్థులకు ప్రైజలు, సర్టిఫికెట్స్ పంపిణి చేయడం జరిగింది, పై కార్యక్రమంలో పాఠశాల, ప్రిన్సిపాల్ శ్యామ్ ప్రసాద్,ఈశ్వరమ్మ ప్రధానోపాధ్యాయులు, సుబ్బారావు, మస్తాన్ వలి రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ఏం వి ప్రసాద్ రావు, గౌరవ అధ్యక్షులు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి ఖాదర్ బాష,గంగయ్య, బాలిరెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ విజేత లో గణిత దినోత్సవం

**తాళ్లపూడి డిసెంబర్ 22 సీమకిరణం :** గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నందు గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస రామానుజం చిత్ర పటానికి పూలమాలలు వేసి విద్యార్థులు నివాళులు అర్పించారు గణిత నమూనాలను ప్రదర్శించారు గణిత ఉపాధ్యాయుడు ఆర్ నరేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజం ప్రపంచం గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్త అని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డా ప్రమోద్ కుమార్, ఉపాధ్యాయులు మల్లి బాబు, కరుణ, రమణ, రవి, వెంకట్రావు, భాగ్యలక్ష్మి, ప్రత్యూష, గంగా రత్నం, సలోమి, జ్యోతి, సుమ తదితరులు పాల్గొన్నారు.



## యువగళం నవశకం విజయవంతం

# వైసీపీలో మొదలైన గుబులు

**ఆనందం లో తెలుగు తమ్ముళ్లు ఆవేదన లో వైసీపీ శ్రేణులు**

**కాకినాడ సిటీ డిసెంబర్ 22 సీమకిరణం** 2యువగళం నవశకం విజయవంతం పై కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు సభ విజయవంతం పై ఆయన స్పందిస్తూ తమ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావడమే కాకుండా పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగిన యువగళం నవశకం సభ అనుకున్న దానికంటే మరింత రెట్టింపు ఉత్సాహంతో సభ విజయవంతం కావడం యావత్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలే కాకుండా మార్పు కోసం ఎదురు చూస్తున్న వారికి ఈ సభ ద్వారా మరింత ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని కలిగించిందని నవీన్ అన్నారు. జనసేన. తెలుగుదేశం పొత్తు లో ఒకే వేదికపై చంద్రబాబు. పవన్ కళ్యాణ్ కనిపించే సరికి వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు వైసీపీ నేతలు టివి ల్లో నవశకం సభ కు వచ్చిన అశేష జనవాహిణి చూసి ఇక పెట్టే సద్దుకోవచ్చనే నిర్ణయానికి వచ్చారని అన్నారు ఇది ఒక విజనరి ఉన్న నాయకుడికి ప్రజలు ఇచ్చిన గౌరవం ఈ సభ విజయవంతం, ఇది ఒక అహంకారం తో ఉన్న జగన్మోహన్ రెడ్డి. కి విజనరి నాయకుడి మద్య పోటీ అని అన్నారు. చంద్రబాబు. పవన్ కళ్యాణ్ కలిసి వస్తే ఎమౌతుందొ ఊహించిన జగన్ ముందుగానే ఎమ్మెల్యేలను మార్చడం మొదలు పెట్టాడని అన్నారు ఏది ఏమైనా టిడిపి. జనసేన పొత్తు సునామీ లో వైసీపీ కొట్టుకుపోడం గేరంటి అని ఈ సభ విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



## జగనన్న జన్మదిన సందర్బంగా...

# పేదలకు దుప్పట్లు పంపిణి


**కావలి డిసెంబర్ 22 సీమకిరణం** స్థానిక కోనేటి మిట్ట సెంటర్ లో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ సోషల్ మీడియా కన్వీనర్ షేక్ జంషీర్, నాయకులు షేక్ బాబు ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి జగనన్న జన్మదిన సందర్బం గా భారీ కేక్ కట్ చేసి, 35 మంది పేదలకు దుపట్లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ జిల్లా కమిటీ సభ్యులు నీలం సాయికుమార్, అల్లూరు టౌన్ అధ్యక్షులు దండా కృష్ణ రెడ్డి పాల్గొని ముఖ్య మంత్రి జగనన్న మీద అభిమానం తో పేదలకు దుప్పట్లు, కేక్ ల పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేసిన కార్యక్రమం నిర్వాహకులు జంషీర్, బాబు కు అభినందనలు తెలియచేసారు. ఇలాగే అందరం కలిసి కట్టుగా పనిచేసి 2024 లో రెండవ సారి ముఖ్యమంత్రి గా వైఎస్ జగనన్నను, హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని గెలిపించుకొనే బాధ్యత మనందరిపై ఉందని తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఉస్మాన్, దైవదినం, ఉటు శ్రీకాంత్ రెడ్డి, మేడా నిరంజన్ రెడ్డి, సుధా, భాస్కర్, పోలయా, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



## మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా...

# పివి రావు 18వ వర్ధంతి వేడుకలు

**ఎమ్మిగనూరు డిసెంబర్ 22 సీమకిరణం :** పట్టణ మాల మహానాడు అధ్యక్షుడు ఎద్దుల చెన్నయ్య స్వగృహం నందు పివి రావు 18వ వ వర్ధంతి సందర్భంగా మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు ఎద్దుల చెన్నయ్య అధ్యక్షతన మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల. నరసన్న, మాల మహానాడు పట్టణ ఉపాధ్యక్షుడు డి మల్లికార్జున, రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఏసేపు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి అనీఫ్, ఐఎఫ్టియు టౌన్ సెక్రటరీ బాబు, పి ఓ ఎల్ జిల్లా కార్యదర్శి చిన్న ప్రసాద్, మాల. హనుమంతు మెకానిక్, పీడీ ఎస్ యూ ప్రభంజనం జిల్లా సెక్రటరీ మాల.రవి లు కలిసి పివి రావు చిత్రపటం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వెనుకబాటు తనం ను తుడిచి వేయాలని భారత రాజ్యాంగం రచించడం జరిగిందని తెలిపారు. అలాగే పివి రావు మాల, మాదిగ కులాలు కలసి అన్నదమ్ముల లాగా ఉండాలని ఉద్దేశంతో ఐఏఎస్ ఉద్యోగాన్ని రాజీనామా చేసి, మాలల తరపున మాల మహానాడు ను వ్యవస్థాపించి సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి ఉష మెహరన్ కమిటీ ద్వారా ఎస్సీలు అందరూ సమానమని అందులో వర్గీకరణ లేకుండా చేసిన మహా మేధావని పివి రావు అని తెలిపారు. కొంతమంది రాజకీయ స్వలాభం కోసం, ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరణ చేయాలని ఇప్పటికీ ఎంతో మంది ప్రయత్నాలు చూస్తున్నారని, అలాంటి వారిని ఎస్సీ కులస్తులు నమ్మరని తెలిపారు. ఎస్సీ లందరూ అంబేద్కర్ , పివి రావు లాంటి గొప్ప మహా మేధావుల ఆలోచన విధానంలో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సీమకిరణం
శనివారం 23 డిసెంబర్, 2023

### ఆర్టీసీ బస్టాండ్ తనిఖీ చేసిన సూళ్లూరుపేట

## డిపో మేనేజర్ మల్లికార్జున్

**తిరుపతి /నాయుడుపేట డిసెంబర్ 22 సీమకిరణం :** తిరుపతి జిల్లా నాయుడుపేట బస్టాండ్ లో ఇటీవల వచ్చిన భారీ వర్షాలతో బస్టాండ్ జలమయం అవ్వడంతో ఆర్టీసీ



యాజమాన్య పై పలు విమర్శలు రావడం జరిగింది. దీనికి స్పందించిన ఆర్టీసీ యాజమాన్యం నేడు సూళ్లూరుపేట డిపో మేనేజర్ మల్లికార్జున్ తనిఖీ చేసి డ్రైనేజీ వ్యవస్థని స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసులతో చర్చించి తక్షణమే పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా బస్టాండ్ ఆవరణం లోకి ప్రైవేట్ వెహికల్స్ రావటం ప్రయాణికులు ఆర్టీసీ బస్సులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని పలువురు డిపో మేనేజర్ మల్లికార్జున్ దృష్టికి తీసుకురాగా దీనికి స్పందించిన డిపో మేనేజర్ స్థానిక పోలీస్ లో ఆర్టీసీ నాయకులతో కలిసి కంప్లైంట్ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ సంబంధించి ఎటువంటి సమస్యలున్నా సరే తమ దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎన్ యు ఏ డిపో ప్రెసిడెంట్ టెక్కలి పోలయ్య ,ఎన్ ఎన్ యు ఏ డిపో చైర్మన్ ఎం భాస్కర్, ఎంప్లాయిస్ యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

## పైరవీలు చేసే దళారీలను నమ్మవద్దు

**ఫ్రెండ్లీ పోలీసింగ్ భద్రాద్రి జిల్లా పోలీసుల లక్ష్యం**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించం**

**ప్రజలు సమస్యలపై తమను నేరుగా కలువ వచ్చు:సిఐ బి రాజగోపాల్**

**చర్ల డిసెంబర్ 22 సీమకిరణం:** తమ పబ్బం గడుపుకునేందుకు కొంతమంది మధ్య దళారీలు ప్రజలను మాయమాటలతో మోసం చేస్తూ పైరవీలు చేస్తున్నా రని,



అటువంటివారిని నమ్మవద్ద ని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్టేషన్ కి వచ్చి తమ వద్ద సమస్య పరిష్కరించుకోవాలని చర్ల సిఐ బి రాజగోపాల్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు ఏమైనా సమస్యలు ఏర్పడి పోలీస్ స్టేషన్ కు రావలసిన అవసరం ఏర్పడితే దళారులను ఆశ్రయించవద్దని, నేరుగా తమను కలిసి సమస్యలు విన్నవించుకోవచ్చని సూచించా రు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి వినీత్, ఓ ఎస్ డి టి సాయి మనోహర్, భద్రాచలం ఏ ఎస్ పి పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తాము,తమ సిబ్బంది కట్టుబడి పని చేస్తున్నామని, ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో తమ సేవలు వినియోగించుకోవాలని కోరారు.కొంతమంది వ్యక్తులు పోలీస్ స్టేషన్ లో పైరవీలు చేస్తామంటూ ప్రజలను మభ్యపెడుతూ దళారీలుగా అవుతారమెత్తారని తమ దృష్టికి వచ్చిందని, అటువంటివారు తమ పద్ధతులు మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడేది లేదని హెచ్చరించారు.అలాగే మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడంతో కొంతమంది వ్యక్తులు మావోయిస్టు కార్యకలాపాలకు సహాయ సహకారాలు అందిస్తూ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తమకు సమాచారం ఉన్నదని, ఇప్పటికైనా వారిలో మార్పు రాకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమస్యలపై తమ దగ్గరికి వచ్చిన ప్రజలను కుటుంబ సభ్యుల వలె, ఫ్రెండ్లీ పోలీసింగ్ తో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతీ ఒక్కరూ నేరుగా తమని కలిసి సమస్య విన్నవించుకోవచ్చని సూచించారు.ఈ సమావేశంలో ఎస్సైలు టి వి ఆర్ సూరి, నర్సిరెడ్డి, వెంకటప్పయ్య, పోలీస్ సిబ్బంది రవీంద్ర,బాలకృష్ణ,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా వరాహలక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రంలో

## ధనుర్మాస మహోత్సవాలు

**ఉదయం 5 గంటల నుంచి తిరుప్పావై పారాయణం, అమ్మవారికి అర్చనలు**

**23 న ఉత్తరద్వారం నుంచి బంగారు నృసింహ కవచంలో స్వామివారి దర్శనం**

**రాజమహేంద్రవరం (టౌన్), డిసెంబర్ 22సీమకిరణం :** కోరుకొండరోడ్డు సింహాచలనగర్ లోని శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రంలో ధనుర్మాస మహోత్స



వాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తు న్నారు.ఈనెల 17న మొదలైన ధనుర్మాస ఉత్సవాలు వచ్చే నెల 14న భోగివరకు జరుగుతాయని నిర్వాహ కులు తెలిపారు.ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి తిరుప్పావై పారాయణం, అమ్మవారికి అర్చనలు, శాత్తుముర్రై, పాశుర విన్నపం, ప్రత్యేక తీర్థ ప్రసాద వితరణజరుగుతున్నాయి.ఈనెల 23 న ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తరద్వార ప్రవేశం ఉందని, వరాహలక్ష్మీ నృసింహ స్వామి బంగారు నృసింహ కవచంలో దర్శనం ఇచ్చి భక్తులను అనుగ్రహిస్తారని ఆలయ ప్రధాన అర్చకులు ఎ.కిరణ్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ ధర్మకర్తలు కాలెపు సూర్య సింహాచలం,కాలెపు నాగేశ్వరరావు పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

## సామాజిక సాధికార యాత్ర రద్దుచేయాలి

**తెదేపా అధికార ప్రతినిధి అటికలగుండు సురేంద్ర**

**ఆలూరు డిసెంబర్ 22 సీమకిరణం :** వైసీపీ నాయకులు ఏ ముఖం పెట్టుకుని సామాజిక సాధికర బస్సు యాత్ర చేపడుతున్నరని కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి అటికలగుండు సురేంద్ర అన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రజా



సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీ, తాగునీటి సమస్య, విద్యార్థులకు బస్సు సౌకర్యం ఇలా అ నేక రకాల సమ స్యలు పరిష్కరిం చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అధికార పార్టీ నాయకులకు అవి ఎందుకు కనిపించడం లేదని గ్రామాల్లో ఉన్న ఆర్బికేల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేశారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి ఏమ్మెనా మేలు జరుగిందాని అని ప్రశ్నించారు వైసీపీ నాయకులు ప్రజలకు, రైతులకు, ఉద్యోగులకు, నిరుద్యోగ యువతకు క్షమాపణలు చెప్పాలని. బిసిలకు న్యాయం చేస్తామని చెప్పి బిసిల పైనే కేసులు పెట్టడం దారుణమన్నారు రాష్ట్రంలో ప్రజలకు వైసీపీ ప్రభుత్వం నుంచి వోరిగిందేమి లేదనీ సామాజిక సాధికార బస్సు యాత్రను నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.

# ఉలిక్కిపడ్డ కావలి పట్టణం

**ఆస్తి తగాదాలలోఐదుగురిపై కత్తితో దాడి.. ఒకరి మృతి**

**కావలి పట్టణం ముసునూరు ఆటో నగర్ వద్ద దారుణం...పుల్లా సుబ్బారెడ్డి, చలంచర్ల విజయ్ అనే వ్యక్తులు కత్తులతో దాడి**

**సురేష్ అనే వ్యక్తి మృతి, సుధాకర్ అనే వ్యక్తి పరిస్థితి విషమం...నాగిశెట్టి శ్రీను, సుష్మ, ప్రశాంత్ లకు తీవ్రగాయాలు**

**కావలి డిసెంబర్ 22 సీమకిరణం :** ఒక్కసారిగా కావలి పట్టణం ఉలిక్కిపడింది. ఆస్తి తగాదాలతో ముసునూరు



ఆటోనగర్ వద్ద దారుణం చోటు చేసుకుంది. ఐదుగురి పై కత్తితో పుల్లా సుబ్బారెడ్డి చలంచర్ల విజయ్ అనే వ్యక్తులు కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి, ఓ వ్యక్తి మృతికి కారకులయ్యారు. సమాచారం తెలుసుకున్న కావలి డిఎస్పి ఎం వెంకటరమణ సంఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన సురేష్ ను పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. గాయపడిన నాగిశెట్టి శీను, సుష్మ, ప్రశాంతులను, ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ఘటనకు కారకులు అయిన వారిని పోలీసులు అదుపులో ఉన్నట్లు సమాచారం. అయితే ఘటన చోటు చేసుకోవడానికి ప్రధాన కారణం ఇద్దరి మధ్య



గత కొద్ది రోజులుగా ఆర్థికపరమైన లావాదేవీల తో విభేదాలు ఉన్నాయని, పుల్లా సుబ్బారెడ్డి చలంచర్ల విజయ్ అనే ఇద్దరు




సుధాకర్ అనే ఇద్దరు వ్యక్తులకు గత కొద్ది నెలలుగా డబ్బులు విషయంలో పొంతన కుదరకపోయేసరికి ఆగ్రహంతో



ఊగిపోయిన పుల్లా సుబ్బారెడ్డి చలంచర్ల విజయ్ విచక్షణ కోల్పోయి కత్తితో సురేష్ అనే వ్యక్తి పై విచక్షణారహితంగా పొడిచి కడుపులోని పేగులను తో సహా బయటికి తీసి వేసే విధంగా భయానకంగా హత్య చేశారు. మరో ముగ్గురు నాగిశెట్టి శీను సుష్మా ప్రశాంతులను కూడా తీవ్రంగా కత్తులతో గాయపరిచారు. వీరిలో సురేష్ మృతి చెందగా సుధాకర్ అనే వ్యక్తి పరిస్థితి విషమించడం తో నెల్లూరు కు తరలింపు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు..

### మహానంది టోల్గేట్ వద్ద

## అంగన్వాడీల రాస్తారోకో

**అంగన్వాడి సమస్యలు నెరవేరేంతవరకు సమ్మెను కొనసాగిస్తూనే ఉంటాం**

**మహానంది డిసెంబర్ 22 సీమకిరణం :** రాష్ట్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత పద కొండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె



చేస్తున్న అంగన్వాడీలు శుక్రవారం మహానందిలోని టోల్గేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరంతరం పిల్లల సంరక్షణలో ఉంటున్న అంగన్వాడీల న్యాయమైన కోరికలు తీర్చకపోవడం ప్రభుత్వ వైఫల్యమన్నారు.తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.చాలీచాలని జీతాలతో బతకడం కష్టం గా ఉందని, అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలని,రోజుకో రూపంలో అంగన్వాడీ కార్యకర్తలు నిరసనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సావిత్రి, నారాయణమ్మ, ఖైరున్, గౌరీ,చండీ దేవి, మహేశ్వరి, పుష్పకళ, తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ ఫైనాన్స్ దారుల మీద కఠిన

## చర్యలు తీసుకోవాలి

**చర్ల డిసెంబర్ 22 సీమకిరణం:** గ్రామాలలో నిత్యం కూలీ పని చేస్తూ అరకోర వసతులతో బతుకుతున్న మధ్యతరగతి కూలీ రైతులను లక్ష్యంగా చేసుకొని ఫైనాన్స్ లు ఇచ్చి అధిక



వడ్డీలు వసూలు చేస్తూ కూలీ చేసుకునే వారి జీవితాలతో చెలగాటమాడు తున్న చర్ల మండలంలోని స్థానిక, ఆంధ్ర ఫైనాన్స్ దారులు ఇచ్చిన ఫైనాన్స్ రుణాలు మాఫీ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొగ్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు ముసలి సతీష్ అన్నారు. వారందరినీ వెంటనే అదుపులోకి తీసుకోని విచారించి బాధితులకు తగు న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ ఆధ్వర్యం లో రెవిన్యూ అధికారి జూనియర్ అసిస్టెంట్ షాలిని కి వినతి పత్రం అందించారు. దీనిపై తక్షణమే స్పందించి స్థానిక రెవెన్యూ అధికారులు వ్యాపారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని వారన్నారు గతంలో ఈ సమస్య మీద అనేకమంది వ్యాపారులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని అయినా కూడా అధికారులు స్పందించక పోవడంతో వ్యాపారులు పెచ్చు మీరి అధిక వడ్డీలు వసూలు చేస్తూ గ్రామాలలో విపరీమీతమైన వడ్డీలు వసూలు చేస్తున్నారు అధికారులు స్పందించకపోతే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు. వ్యాపారుల దగ్గర ఫైనాన్స్ లు తీసుకొని ఉంటే కట్టని అవసరం లేదని పిలుపునిచ్చారు. అవసరం అయితే ఆ వ్యాపారుల లిస్ట్ విడుదల చేస్తామని అప్పటికైనా స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్షలకు సిద్ధమవుతామని సతీష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిరిగిడి నరేష్, బాను, ప్రకాష్, సమ్మక్క,బాయమ్మ రామలక్ష్మి రాణి, రాజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 24న గోనెగండ్లలో నూతన మసీద్ ప్రారంభం

**గోనెగండ్ల డిసెంబర్ 22 సూర్యా న్యూస్ :** మండల కేంద్రంలో ఆదివారం నూతన మసీదును ప్రారంభోత్సవం చేస్తున్నట్లు గోనెగండ్ల ముస్లిం మత పెద్దలు తెలిపారు. ఇస్లామిక్ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా గోనెగండ్ల మండలం




కేంద్రంలో మస్జిద్ నిర్మించుకున్నట్టు తెలిపారు .ఎంతో విశాలమైన పెద్ద మసీద్ ప్రారంభోత్సవానికి హజరత్ మౌలానా అబ్దుల్ ఖదీర్ రాశిది సాహెబ్, హజరత్ మౌలానా జుబేర్ అహ్మద్ ఖాన్ రాశాది ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరుగుతున్నట్లు తెలిపారు.

## ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు వివరాలు

**ఆత్రేయపురం డిసెంబర్ 22 సీమకిరణం:** ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం వెనుకాల స్త్రీ రూపం కలిగిన స్వయంభు శ్రీ జగన్మోహిని కేశవ స్వామి



ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. రాజమహేంద్రవరం కి చెందిన ద్వారా సుబ్రమణ్యం కుటుంబ సభ్యులు కలిసి జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన అభివృద్ధికి 516 రూపాయలను ఆలయ అధికారులకు అందజేశారు. వీరికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కృష్ణ చైతన్య స్వామి వారి చిత్రపటం చరిత్ర పుస్తకం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాల పై చర్యలు తీసుకోవాలి

**సిఐటియు నాయకులు కె పి నారాయణస్వామి**

**ఆలూరు డిసెంబర్ 22 సీమకిరణం :** పట్టణంలోని స్థానిక కామ్రేడ్ జ్యోతి బసు భవన్ లో విలేకరుల సమావేశం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కేపీ నారాయణ స్వామి



మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర కళాశాల లో పని చేస్తున్న అధ్యాపకులకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వకుండా, కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా, అరకొర అడ్వాన్స్ లతో కడుపు మాడుస్తున్న యాజమాన్యం, జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు చేయడం చూస్తుంటే ఇది కళాశాలనా లేక వైస్సార్సీపీ పార్టీ కార్యాలయమా విద్య సంస్థ చదువు నేర్పించడం మానేసి ఒక పార్టీ కి తొత్తు గా మారడం సరైనది కాదు అన్నారు. ఇదంతా గమనిస్తుంటే ప్రభుత్వమే జీతాలు ఇవ్వకుండా చట్టాలను తుంగలో తొక్కమని ప్రోత్సహిస్తున్నట్లు ఉందన్నారు. ఈ కళాశాల ఒక పార్టీ కి రాజకీయ అడ్డాగా మారిందన్నారు. కళాశాలకు అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, కార్మిక శాఖ అధికారులు విచారణ చేపట్టాలని వారు సంబంధిత అధికారులను డిమాండ్ చేసారు.

# 11వ రోజు అంగన్వాడీల సమ్మె రాస్తారోకో

**ఆలూరు డిసెంబర్ 22 సీమకిరణం :** అంగన్వాడీల సమ్మెలో భాగంగా కర్నూలు జిల్లా ఆలూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ వారి చంటి బిడ్డలతో రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాలుకా కార్యదర్శి జయశ్రీ మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడుగుతున్నామే తప్ప ఎలాంటి గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం26000/- రూపాయలు ఇవ్వాలని ,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ లు ఇవ్వాలని, అంగన్వాడీ లను మెయిన్ అంగన్వాడీలో చేయాలని వర్కర్లకు హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని ,ప్రభుత్వం సరఫరా చేసే వైయస్సార్ సంపూర్ణ పోషణ లో ఉండే వస్తువులు నాణ్యతమైనవి పంపించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని,




వంటగ్యాసు కూరగాయలు ఇతర అనేక ఖర్చులు తమ జీతం నుండే పెడుతున్నారని తమకు ప్రభుత్వమే వంటగ్యాసు సరఫరా చేయాలని, ముఖ చిత్రం యాప్ ను రద్దుచేసి, అన్ని యాప్పు కలిపి ఒకే యాప్ గా పెట్టాలని, తమకు రావలసిన టి ఏ, డి ఏ బిల్లులు చెల్లించాలని ,ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు భారతి, బాలరంగమ్మ, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, పుష్పవతి, వెంకటలక్ష్మి మండలాలకు సంబంధించిన అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు మద్దతు తెలియజేశారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక



## గురుదేవ్ విద్యాలయంలో ఘనంగా మ్యాథ్స్ డే

**చర్ల డిసెంబర్ 22 సీమకిరణం :** స్థానిక గురుదేవ్ విద్యాలయంలో శుక్రవారం మ్యాథ్స్ శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా గణిత దినోత్సవం ఘనంగా





జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు గిరి, అకాడమిక్ కో ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం శ్రీనివాస రామానుజం చిత్రపటానికి పుష్పాలంకరణ చేశారు. వారి ఆధ్వర్యంలో మ్యాథ్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలను కనిపెట్టాలన్నారు. గణిత శాస్త్రం అభివృద్ధి, మానవాళి పెరుగుదలలో దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. గణిత దినోత్సవాన్ని మ్యాథ్స్ హెచ్ ఓడి బి. మేఘన, గణిత బోధన సిబ్బంది పి. స్వాతి, మౌనిక, నిఖిత, ఇందిరా భార్గవి విధ్యార్థులతో కలసి ఘనంగా ప్రారంభించారు. సుమారుగా 200మంది విద్యార్థులు 80 ప్రాజెక్ట్ వర్క్స్ ను ప్రదర్శించారు. గణిత బోధన సిబ్బందిని , విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు గిరి అకాడమిక్ కో - ఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం అభినందించారు.

## పెనుగొండ దర్గా ఉత్తమ సామాజిక సేవా పురస్కారం

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 22 సీమకిరణం :** పెనుగొండ దర్గా సందల్ మహల్ లో పెనుగొండ దర్గా పీఠఆధిపతి సజ్జాద్ ఏ నషీన్ తాజ్ బాబా ఆధ్వర్యంలో ఆల్ ఇండియా



టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ ,సత్య సాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా స%శీ%యుక్త అధ్యక్షతన పెనుగొండ గంధం మహల్ లో రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక సేవకులు రక్త దాతలు, కోవిడ్ బాధితుల ను ఆక్సీజన్ అందించిన ప్రాణదాతలు ఉత్తమ సామాజిక సేవకులకు పెనుగొండ దర్గా ఉత్తమ సామాజిక సేవా పురస్కారాన్ని పెనుగొండ దర్గా పీఠ అధిపతి పెనుగొండ డీ ఎస్పీ హుసేన్ పీరా, పెనుగొండ యోగా ఆధ్యాత్మిక గురువు రవి శంకర్, పెనుగొండ ప్రముఖులు జంబు సీనా,బ్రహ్మ కుమారి హేమలత, దళిత హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు హనుమంతు వీరి చేతులు మీదుగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ కు ఈ పురస్కారాన్ని అందజేశారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.అమానుల్లా**

**హొళగుంద డిసెంబర్ 22 సీమకిరణం:** పార్లమెంట్లో 146 మంది ఎంపీలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మరియు జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ బాబురావు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ తరపున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా మాట్లాడుతూ పార్లమెంట్ లో ఆరుగురు చొరబడితే బాధ్యత వహించకుండా హోమ్ మంత్రి అమిత్ షా, డిఫెన్స్ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మరియు ప్రధాన మంత్రి మోడీ కనీసం చేపట్టిన చర్యల మీద వివరణ ఇవ్వకుండా 146 మంది ఎంపీలను 76 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ఎన్నడూ లేని విధంగా సస్పెండ్ చేసి ముఖ్యమైన న్యాయ చట్టాలను ఎటువంటి చర్చలు లేకుండా ఆమోదించడం ప్రజాస్వామ్యంలో ఎంతవరకు సమంజసం అని మండి పడుతూ ప్రశ్నించారు. దేశంలో 2 కోట్ల ఉద్యోగాలు ప్రతి యేటా ఇస్తామని గద్దెనెక్కిన మోడీ నియంతృత్వ ధోరణితో నిరుద్యోగం, అధిక ధరలను పట్టించుకోని కారణంగా మేము చొరబడ్డామని వారు అంటున్నా కనీసం స్పందించని ప్రధాన మంత్రి నల్లధనాన్ని వెలికి తీసి నిరుపేదలకు ప్రతి ఒక్కరికి జీరో అకౌంట్ లో 15 లక్షలు వేస్తామని నమ్మబలికి, ఇవన్నీ కప్పిపుచ్చడానికి రాహుల్ గాంధీ మరియు ఇండియా కూటమి మీద బురద జల్లుతూ తప్పుడు ఆరోపణలు చేస్తుందనీ బీజేపీ పై తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలు అవేవీ నమ్మడానికి సిద్ధంగా లేరనీ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేననీ ఇందుకు కార్యకర్తలు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో సస్పెండ్ చేసిన146 మంది ఎంపీల సస్పెన్షన్ను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీరా సాబ్, డ్రైవర్ అమన్ ,బోయ సుధాకర్, కాడ సిద్ధ, మల్లయ్య ,ముస్తఫా, అస్లాం, యువ నాయకులు నబి సాబ్, రాజా, ధర్మయ్య,అనేకమంది కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను
# ఆశీర్వదించండి

**సంఘ సేవకులు సలావుద్దీన్**



**కడప సిటి డిసెంబర్ 22 సీమకిరణం:** తాను కడప అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్నానని ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలా వుద్దీన్ అన్నారు శుక్రవారం ఆయన నగరంలోని చిలకల బావి దగ్గర ఉన్న బుర్హానుద్దీన్ మస్జీద్ వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ సలావుద్దీన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తమను ఆశీర్వదించి, గెలిపించాలని వారు కోరారు తాను కడప నగర సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

# అంగన్వాడి కార్యకర్తల సమ్మెకు మద్దతు తెలిపిన నల్లమిల్లి

**బిక్కవోలు డిసెంబర్22 సీమకిరణం:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు తాసిల్దార్ కార్యాలయం వద్ద గత పది రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు నిరసన సమ్మె చేస్తున్న విషయం విధితమే శుక్రవారం మాజీ ఎమ్మెల్యే,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అంగన్వాడి కార్యకర్తల శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు వారి డిమాండ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరసనకు దిగడం జరిగిందని కానీ ఈరోజు వరకు ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమని అంతేకాకుండా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడతూ ఎటువంటి హామీలు నెరవేర్చకుండానే విధులకు హాజరు కావాలని కోరడం సమ్మె చేయడానికి ఇది సరైన సమయం కాదంటూ వ్యాఖ్యానించడం ప్రభుత్వ పనితీరుకు దర్పణం అని ఆయన అన్నారు 2018లో కూడా ఇదే పరిస్థితిలో ఉండగా అంగన్వాడీ కార్యకర్తలకు జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా మద్దతు ఇచ్చారు అంటూ ఆయన ప్రశ్నించారు. శిశు సంక్షేమ శాఖ మంత్రి మీడియా వారు వేసిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా 2018 లో తెలంగాణలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చే జీతానికి వెయ్యి రూపాయల పెంచి ఇస్తున్నామని చెప్పడం తప్పితే వేరే దేనికి సమాధానం ఇవ్వలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పుడు తెలంగాణలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇస్తున్న వేతనం ఎంత ఆంధ్రప్రదేశ్లో అంగన్వాడీలకు ఇస్తున్న వేతనం ఎంత అప్పుడు





జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు ఇప్పుడు ఏమయ్యాయి అని అన్ని వర్గాల తో పాటు అంగన్వాడీలను కూడా జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని ఆయన అన్నారు అంతేకాకుండా అంగన్వాడీలకు తెలుగుదేశం పాలనలో 4200 ఉంటున్న వేతనాన్ని చంద్రబాబు నాయుడు రెండు దఫాలుగా 10500 చేశారని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పాలనలో వెయ్యి రూపాయలు పెంచి 11500 చేసి సంక్షేమ పథకాలకు అంగన్వాడీ కార్యకర్తలను దూరం చేశారని అంగన్వాడీ కార్యకర్తలకు అమ్మ ఒడిగాని ఇంటిలో ఉన్న వృద్ధులకు పెన్షన్లు గానీ ఏ ఇతర సంక్షేమ పథకాలు రాని పరిస్థితి ఉందని అంగన్వాడీ కేంద్రాలకు మరియు ఉన్నతాధికారులు చెప్పిన విధంగా ఎక్కడికి వెళ్లాలన్న సొంత వాహనాలలో వెళ్ళవలసిన పరిస్థితి ఉండగా పెట్రోల్ డీజిల్ ధరలు అధికంగా ఉన్న ఈ రోజుల్లో వారికి ఇచ్చే ఈ 11 వేల రూపాయలు జీతంతో కుటుంబ పోషణ ని ఎలా సాగించాలని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా అంగన్వాడీ కార్యకర్తలకు సుప్రీంకోర్టు ఆదేశం మేరకు గ్రాడ్యుటి ఇవ్వాలని కనీస వేతనం 26,000కి పెంచాలని అదేవిధంగా అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా తీసుకోవాలని మరికొన్ని డిమాండ్లతో అంగన్వాడీలు నిరసనకు దిగారని వారి డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఆయన కోరారు.

## మండల చెకుముకి టాలెంట్ పరీక్ష కార్యక్రమం

**ఆత్రేయపురం డిసంబర్22సీమకిరణం:** మండలంలో మెర్లపాలెం శివారు వివి పాలెం లోని నక్షత్ర స్కూల్ ఆవరణలో మండల స్థాయి జనవిజ్ఞాన వేదిక చేకుముకి పరీక్ష



నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. జిల్లా పోటీలకు ఎంపిక కాబడిన అంకంపాలెం హై స్కూల్ మరియు నక్షత్ర పాఠశాల చిన్నారులకు మెమొంటో సర్టిఫికె ట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర మాజీ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు డాక్టర్ రవికుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కాజా మొహిద్దిన్, నక్షత్ర స్కూల్ డైరెక్టర్ కృష్ణా రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జ్యోతి బస్సు, ఆత్రేయపురం మండల విద్యాశాఖ అధికారులు వి.వరప్రసాద్, పచ్చా సాహెబ్ లు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ప్రసాదు మరియు బాలాజీ నక్షత్ర స్కూల్ ప్రిన్సిపల్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సి ఆర్ పి యఫ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు
# అవగాహన కార్యక్రమం

**దగదర్తి డిసెంబర్ 22 సీమకిరణం** రాష్ట్ర సివిల్ సప్లయ్స్ కమీషనర్ వారి ఉత్తర్వులు మరియు ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు దగదర్తి మండల అధ్యక్షుడు



గంగపట్నం రాగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం దగదర్తి జెడ్ పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రాగయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ కలిగి ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ముందుకెళ్లాలని తెలియజేశారు, జంక్ ఫుడ్ తినడం మానుకోవాలని హితవు పలికారు ప్లాస్టిక్ నిషేధం పూర్తిగా అమలు చేయాలని కోరారు వినియోగదారులు ఎక్కడా మోసపోకుండా చూసుకోవాలని సూచించారు విద్యార్థులు ఇప్పటి నుంచే బాధ్యతగా మెలగాలని చట్టాలపై అవగాహన చేసుకోవాలని సూచించారు డిజిటల్ మార్కెటింగ్ వ్యవస్థలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు వినియోగదారుల భద్రతే మా ధ్యేయం అని తెలిపారు వినియోగదారుల సమస్యలపై ఫోరం లో ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు మండల ఎమ్ ఈఓ కి విషయం ఫోన్ లో తెలుపగా వెంటనే స్పందించి విషయాన్ని హైస్కూల్ హెడ్మాస్టర్ కి తెలియజేశారని చెప్పారు, సహకరించిన ఎమ్ ఈఓ కి మరియు హెడ్మాస్టర్, వారి సిబ్బంది కి ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు పాఠశాల అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు, విద్యార్థుల నవశకం గురించి వివరించారు, విద్యార్థులు గురువులను, స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని చెప్పారు దిశా యాప్ ఉపయోగాలు వివరించారు పిల్లలు జంక్ ఫుడ్ తినడం మానుకోవాలని హితవు పలికారు నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా తయారవ్వాలని కోరారు వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో దగదర్తి మండల అధ్యక్షుడు గంగపట్నం రాగయ్య హైస్కూల్ హెడ్మాస్టర్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి మరి కొందరికి జీవితాన్ని
# బహుమతిగా ఇవ్వండి

**గుంతకల్లు డిసెంబర్ 22 సీమకిరణం :** కర్నూలు జిల్లాలోని శుక్రవారం ఒమేగా హాస్పిటల్ లోని కాశీం అనే పేషెంట్ కు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా ఒకరు లెజెండ్ వన్నూరు




వలి రెండవది లెజెండ్ బ్రదర్ నబి రసూల్ రక్తదానం చేశారు. గుంతకల్లు పట్టణంలోని గవర్న మెంట్ హాస్పిటల్ నందు తలసేమియాతో బాధపడుతున్న దేవేంద్ర నాయక్ అనే పేషెంట్ కు ఏ పాజిటివ్ రక్తం గవర్న మెంట్ హాస్పిటల్ నందు డెలివరీ పేషెంట్ ప్రవళికా కు ఏబి పాజిటివ్ రక్తం అవసరం లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ లాలు ని సంప్రదించగా రక్త దాతలు ఏ పాజిటివ్ సీనారావు కి ఏబి పాజిటివ్ రఘు కి సమాచారం ఇవ్వగా వాళ్ల ఇద్దరు ఒక్క ఫోన్ కాల్ తో స్పందించి ఒకరు గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ వచ్చి రక్తదానం చేశాడు. రెండవది గోపి బ్లడ్ బ్యాంకు వచ్చి రక్తదానం చేసాడు.సకాలంలో స్పందించిన రక్తదాతలకి లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో శర్మవలి పాల్గొన్నారు. రక్తదానం చేయండి నిండు జీవితాన్ని కాపాడండి.

## ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గం

**జిల్లా అధ్యక్షుడు బివి సుబ్బరాయుడు**

**కడప సిటీ డిసెంబర్ 22 సీమకిరణం:** పార్లమెంటు లో 143 మంది ఎంపీలను సస్పెండ్ చేయడం దుర్మార్గమని సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు భవనాశి వెంకట సుబ్బరా యుడు



అన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంటు లోతీసుకున్న దుర్మార్గపు చర్యలకు నిరసనగా ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు ఈ సందర్భంగా వెంటక సుబ్బరా యుడు మాట్లాడుతూ మూర?పు నిర్ణయా లకు నిరసనగా నగరంలోని 1టౌన్ సర్కిల్ గాంధీ బొమ్మ వద్ద ఆంధ్రప్రదేశ్ సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి కడపలోని వివిధ నియోజకవర్గాల నాయకుల తో కలిసి 143 మంది ఎంపీలను పార్లమెంట్లో సస్పెండ్ చేసిన సందర్భాన్ని పురస్కరిం చుకుని సస్పెండ్ అయిన ఎంపీలకు మద్దతుగా సమాజ్ వాదీ పార్టీ నిరసన చేపట్టింది అధ్యక్షుడు భవనాశి వెంకట సుబ్బరాయుడు, ముందు గా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు ప్రజాస్వామ్యానికే మాయని మచ్చని మండిపడ్డారు ఈ సంఘటనను వ్యతిరేకిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించామన్నారు .ఈ కార్యక్ర మంలో ,ఉమ్మడి కడప జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల వెంకట సుబ్బారెడ్డి, ఉమ్మడి కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుబ్బరా యుడు. రైల్వే కోడూరు నియోజ కవర్గం ఇన్చార్జి నగరిపాటి విజయ కుమార్. బద్వేల్ నియోజ కవర్గం ఇన్చార్జి భవనాసి వెంకటర మ్య శ్రీ. కడప నియోజకవర్గ ఇన్చార్జి. కే స్వప్న. జమ్మలమ డుగు నియోజ కవర్గ ఇన్చార్జి ఎద్దుల రమేష్ ప్రొద్దు టూరు నియోజకవర్గ ఇన్చార్జి. కే పెద్దన్న. మైదుకూరు నియోజక వర్గం ఇన్చార్జి. మీసాల నాగమ న్నెయ్య ,కమలాపురం నియోజక వర్గం ఇన్చార్జి బి నాగేశ్వరరావు. రాయచోటి నియోజకవర్గం ఇన్చార్జి. బాల బసిరెడ్డి రాజంపేట నియోజ కవర్గ ఇన్చార్జి,షేక్ సహానాజ్ తది తరులు పాల్గొన్నారు .

# పార్లమెంట్‌లో జరిగిన ఘటనపై న్యాయ విచారణ జరపాలి

**ఎంపీలపై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలి.. ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిరసన ధర్నా**

**రాజమహేంద్రవరం(రూరల్)డిసెంబర్ 22సీమకిరణం** పార్లమెంట్‌లో పొగబాంబులు వేసిన ఆగంతకులపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్న ఇండియా కూటమి పక్ష పార్టీల ఎంపీలను పార్లమెంట్‌ను అన్యాయంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ రాజమహేంద్రవరం జాంపేటలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. జాంపేట జంక్షన్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో ఇండియా కూటమిలో ఉన్న సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎం.ఎల్. న్యూడెమొక్రసీ, ఆప్ పార్టీలు నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ సందర్భంగా బాలేపల్లితో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఇంత నిరంకుశత్వంగా వ్యవహరించడం సరికాదని, ఇండియా కూటమికి చెందిన 150 మంది ఎంపీలను అక్రమంగా సస్పెండ్ చేసి నల్లచట్టాలను ఆమోదించడం చాలా సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో జరిగిన ఘటనకు సంబంధించిన విచారణ చేసి నిజాలు నిగ్గు తేల్చమంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీసారు. పార్లమెంట్‌లోకి ప్రవేశించిన ఇద్దరు వ్యక్తులు బీజేపీ ఎంపీ ఇచ్చిన పాస్‌తోనే వచ్చారని విచారణ చేస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని డిమాండ్ చేసారు. 150 మంది ఎంపీలను ఈ



విచారణ చేయాలని డిమాండ్ చేస్తూంటే వారిని సస్పెండ్ చేసి నల్ల చట్టాలన ఆమోదింపచేసుకోవడం ప్రజాస్వామ్యానికి తీరని ద్రోహం చేయడమే అన్నారు. వారందరిపై తక్షణం సస్పెన్షన్ ఎత్తివేయడంతో పాటు అందరి సమక్షంలో మళ్లీ చట్టాలపై బిల్లులు ప్రవేశపెట్టి చర్చించిన తరువాతనే ఆమోదించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో మోదీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న వైపిపి, టీడీపీ, జనసేన పార్టీల వైఖరిని కూడా ప్రజలందరూ గమనించాలని కోరారు. మోదీ ప్రభుత్వ నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే వరకు దేశ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తెస్తామని స్పష్టం చేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ముళ్ల మాధవ్, ఆకుల భాగ్య సూర్యలక్ష్మి, పీసీసీ సభ్యుడు చింతాడ వెంకటేశ్వరరావు, బెజవాడ రంగారావు, బిల్డర్ బాబి, బత్తిన చందర్రావు, నాయకులు చామర్తి లీలావతి, ఇజ్జరౌతు విజయలక్ష్మి, రాజు, సిపిఎం నాయకులు బి.పవన్, కర్రి రామకృష్ణ, బి.రాజులోవ, రామచంద్రరావు, ఎస్ఎస్ మూర్తి, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు కె.జోజి, సిపిఐ నాయకులు వంగమూడి కొండలరావు, సప్పా రమణ, కుంద్రపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీమకిరణం SEEMAKIRANAM TELUGU DAILY జాతీయ తెలుగు దినపత్రిక RNI APTEL / 2018/76380

శనివారం 23 డిసెంబర్, 2023

# విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని బిజెపి నిరసన

**నెల్లూరు ,ఆత్మకూరు, డిసెంబర్ 22(సీమకిరణం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లిఖార్జున రెడ్డి ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని స్థానిక సోమశిల సెంటర్ నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేసి విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నేత రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచి , పేద ప్రజల పై భారం మోపిన వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా విద్యుత్ కార్యాలయం ముందు నిరసన చేయడం జరిగిందని. నేను ఉన్నాను నేను విన్నాను అని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కరెంటు బిల్లులు పెంచి భాధుడే భాదుడు అన్న ఆనాటి ప్రతిపక్ష నాయకుడు, ఈ నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రభుత్వం వీర భాధుడు చేస్తుందని. పేదలపై భారంమోపుతు మీ ఇంటి పెద్ద బిడ్డగా నేను ఉన్నాను అంటావ్ మరి ఇదేనా పెద్ద బిడ్డ చేసే పనులు అని ఎద్దేవా చేశారు. పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతు కరెంటు బిల్లు పెంపుతో సంక్షేమ పథకాలు లబ్ధిదారులను తగ్గించేదానికే ఈ విధంగా ప్రయత్నం చేస్తునట్టు ఉందని మసిపూసి మారేడుకాయ చేసినట్టు ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఇప్పటికే తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచారని కావున తక్షణమే విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ కుడుములు సుధాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్ల రెడ్డి, బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు వాసుపల్లి సుధాకర్ రెడ్డి, బిజెపి నాయకులు చింతలపల్లి శంకర్ రెడ్డి,కరటంపాటి సుధాకర్, ఆళ్ల మధుసూదన్, నలిశెట్టి జగదీష్, రామసుబ్బయ్య, మస్తాన్, చెంచురెడ్డి,తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, డిసెంబర్ 22, (సీమకిరణం న్యూస్) :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఇండియన్ మ్యాథమెటిక్స్ డే వేడుకలను నిర్వ హించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ రమణారెడ్డి ప్రధానోపాధ్యా యులు కే దొరసానిరెడ్డిలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. పాఠశాలలో గణితములో విద్యార్థులు రంగవల్లులు వేసినారు టాలెంట్ టెస్ట్ లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ సేవలను రచనలను నిరూపణలను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# దేపూరులో వికాసి భారత్ సంకల్ప యాత్ర

**నెల్లూరు, ఆత్మకూరు, డిసెంబర్ 22, (సీమకిరణం న్యూస్) :** ఆత్మకూరు మండలం దేపూరు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరి గిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐజాక్ ప్రవీణ్ తెలియజేశారు. మండల వ్యవసాయధికారి కిషోర్ బాబు మాట్లాడుతూ పీ యం కిసాన్ ద్వారా ఏడాదికి 6 వేల రూపాయలు చొప్పున రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా భూసార పరీక్షలకు సంబంధించి హెల్త్ కార్డులు కూడా అందించడం జరుగుతుందని వివరించారు. వైద్యాధికారి పి.అనూష కుమారి మాట్లాడుతూ అయుష్మాన్ భారత్ ద్వారా 5 లక్షల వరకు ప్రజలు ఉచితంగా ఆరోగ్య సేవలు పొందవచ్చని , అదే విధంగా ఆసుపత్రిలో కాన్పు చేసుకున్న మహిళలకు జననీ సురక్షా యోజన కింద ప్రోత్సాహక పారితోషకం, పౌష్టికాహారం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా బిజేపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి పూర్తి అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. మాజీ ఏఎంసి చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ద్వారా అర్హత కలిగిన వారందరికీ ఉచితంగా గ్యాస్ కనెక్షన్ అందిస్తున్నారని, అదే విధంగా పీయం ముద్ర యోజన పథకం ద్వారా మహిళలకు రుణాలు అందిస్తున్నారని , అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు పొందేలా చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ పై ప్రత్యేక దృష్టి పెట్టారని ప్రస్తుతం గ్రామాల్లో అమలు అవుతున్న పథకాలన్నీ కేంద్రాన్నివే అని తెలిపారు. ఈ కార్య క్రమంలో అన్నీ శాఖల అధికారులు, మండల నాయకులు, సర్పంచ్ రావిల్ల వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, ఉపాధి సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళ దారుణ హత్య





**నంద్యాల క్రైమ్, డిసెంబర్ 22, (సీమకిరణం న్యూస్) :** నంద్యాల పట్టణంలో శుక్రవారం గ్లాడిస్ అనే మహిళ (వృద్ధురాలు)ను ఇంట్లో అత్యంత దారుణంగా దుండగులు గొంతు కోసి హత్య చేశారు. హత్య చేసి కారంపొడి చల్లి దుండగులు ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇంట్లో చెల్లా చెదురుగా వస్తువులు పడి ఉండగా, బీరువా తెరిచి ఉంది. గ్లాడిస్ భర్త మోహన్ సుధాకర్ రావు దూరదర్శన్ రిటైర్డ్ ఉద్యోగి, ఏడాది క్రితం మోహన్ సుధాకర్ రావు అనారోగ్యంతో మృతి చెందాడు. భర్త మృతి తర్వాత గ్లాడిస్ ఒంటరిగా నివసిస్తుంది. తెలిసిన వ్యక్తులే హత్య చేశారా లేక దొంగల పనా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. నంద్యాల డీఎస్పి మహేశ్వర రెడ్డి, 2 టౌన్ సిఐ ప్రభాకర్ రెడ్డిలు సంఘటనా స్థలంలో పరిశీలించారు. విలైనంత త్వరలో నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.

# గోవిందా.. గోవిందా అంటూ అంగన్వాడీల నిరసన

**చిలమత్తూరుడిసెంబర్ 22సీమకిరణం :** మండల కేంద్రం అంగన్వాడీల గోవింద నామస్మరణతో మార్మోగింది. 11వ రోజు సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్లో రోడ్డుపై చెవిలో పూలు పెట్టుకొని రాస్తారోకో చేశారు. ముఖ్యమంత్రి జీతాలు పెంచుతామన్నారు..! గోవిందా.. రిటైర్మెంట్ బెన్ఫిట్ ఇస్తానన్నారు..! గోవిందా..! పీఎఫ్, ఈఎస్ఐ ఇస్తామన్నారు...! గోవిందా..! అందుకే వచ్చే ఎన్నికల్లో మీ ప్రభుత్వం గోవిందా గోవిందా అంటూ నినాదాలు చేశారు. ఈ గోవింద నినాదాలు ఆసక్తికరంగా ఉండటంతో అటుగా వెళ్లే ప్రజలు ఆసక్తికరంగా చూశారు. అంగన్వాడీలు గత 11 రోజులుగా ప్రజల మద్దతు, ప్రభుత్వ దృష్టి తమపై ఉండేలా వినుత్నంగా నిరసన చేపడుతున్నారు. కాగా శుక్రవారం రాస్తారోకో సందర్భంగా ఈ నినాదాలు ఆకట్టుకున్నాయి. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించక పోతే గతంలో చంద్రబాబు ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి






పడుతుందని సిపిఎం నాయకులు ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, అంగాన్ వాడీ వార్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభరాణి రామ తోలసి, పద్మావతి, జయమ్మ, వనజ, సునిత మాలిన ఈశ్వరమ్మ, శారద తోలసి తదితరులు పాల్గొన్నారు.

## మానవుని మేధస్సును...
# అత్యున్నత స్థాయికి చేర్చే శాస్త్రమే గణితం

**శివ సాయి కరస్పాండెంట్ ఆలా సురేష్**

**ప్యాపిలి డిసెంబర్ 22 సీమకిరణం :** మానవుని మేధస్సును అత్యున్నత స్థాయికి చేర్చే శాస్త్రమే గణితం అని శివసాయి పాఠశాల కరస్పాండెంట్ ఆలా సురేష్ కుమార్ అన్నారు.




గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ప్యాపిలి పట్టణంలోని శివసాయి పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ఈఓ ఆర్డీ బాలకృష్ణ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. గణిత శాస్త్రం మానవ, సామాజిక అభివృద్ధిలో ఎంతో ప్రాముఖ్యత కలదని గణితం లేకుండా మానవ ప్రగతిని, అభివృద్ధిని ఊహించలేమన్నారు. విద్యావంతుడైనా, నిరక్షరాస్యుడైనా గణితాన్ని ఉపయోగించకుండా జీవితంలో ఒక్కరోజైనా గడపలేడు. ఏ వృత్తిలోనైనా గణిత జ్ఞాన వినియోగం ఉంటుంది. అలాంటి గణితం పట్ల ఆసక్తిని ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆలా శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్నాథపురంలో టిడిపిలోకి పలువురి చేరిక...
# జగన్ పని అయిపోయింది అంటున్న ఎక్స్ ఎమ్మెల్యే జ్యోతుల



**తూర్పుగోదావరి / గోకవరం డిసెంబర్ 22సీమకిరణం** జగన్నాథపురం గ్రామానికి చెందిన కూరమదాసు మల్లికార్జున రావు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి జ్యోతుల నెహ్రూ గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయిల్ రాజబాబు, రాలి సత్యనారాయణ, కలవపల్లి నాగన్న తాత, రాయి వీరభద్రరావు, కోరముదాసు మణికంత, ఆతుకూరి సూర్యనారాయణ, ఆతుకూరి రమేష్, తదితర 10 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ టిడిపి కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగన్ రెడ్డి పని అయిపోయిందని ప్రజలందరూ విసుగిపోయారని ప్రజలే కాకుండా వైసిపి కార్యకర్తలు నాయకులు కూడా విసిగిపోయారని అందుకే తెలుగుదేశం వైపు చూస్తున్నారని దానికి నిదర్శనమే ఈరోజు సీనియర్ నాయకులు కొరముదాసు మల్లికార్జున రావు లాంటి నాయకులు టిడిపిలో చేరడం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పల రాజు, మంగ రౌతు రామకృష్ణ, అడపా భరత్, మారిశెట్టి భద్రం, ఈది అశోక్, గుండా శివ ప్రసాద్, అడపా వెంకట్రావు,గున్నూరి లాజర్, బంటు చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి


**ఆళ్లగడ్డ , డిసెంబర్ 22, (సీమకిరణం న్యూస్) :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో శనివారం జరగనున్న వైకుంఠ ఏకాదశి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని దేవస్థానం ప్రత్యేక అధికారి సేతురామన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిగువ అహోబిలం లో తెల్లవారు ఝామున రెండు గంటలకు ధనుర్మాస పూజలు ప్రారంభమవుతాయన్నారు. నాలుగు గంటల నుండి వైకుంఠ ద్వార దర్శనము ద్వారా స్వామి దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. ఉదయం పదకొండు గంటలకు గరుడ సేవ, సాయంత్రం నాలుగు గంటలకు నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహిస్తామన్నారు. వైకుంఠ ద్వారా దర్శనం కోసం రెండు క్యూ లైన్ లను ఆలయ రెండవ ప్రకారంలోని ధ్వజస్తంభానికి కుడి వైపున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రథమ చికిత్స శిబిరమును రాములవారి సన్నిధి పక్కన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎగువ అహోబిలంలో తెల్లవారు ఝామున 3.00 గంటలకు ధనుర్మాస పూజలు ప్రారంభమవుతాయన్నారు. నాలుగు గంటల నుండి వైకుంఠ ద్వార దర్శనము కల్పించబడుతుందన్నారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం రెండు క్యూ లైన్ లను ఆలయమునకు ముందు గల షెడ్డు వద్ద ఏర్పాటు చేయడమైనదన్నారు. కాగా ఆళ్లగడ్డ పట్టణంలోనీ అమృత లింగేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో, గాయత్రి మాత ఆలయం వెనుక ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో, పడకండ్ల లక్ష్మీ చెన్నకేశవ స్వామి సన్నిధిలో, కళ్యాణ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఉత్తర ద్వారా దర్శన అవకాశం కల్పించేందుకు భక్తుల కోసం ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.









## కోలాహలంగా విద్యుత్ దీపాల వెలుగులో...
# గోదావరిలో హంసపై స్వామివారు



**భద్రాచలం డిసెంబర్ 22 సీమకిరణం** వైకుంఠ ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకొని, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు తెప్పోత్సవంలో భాగంగా ముందుగా గోదారమ్మ తల్లికి పూజలు చేసి ఆ తర్వాత ,గోదావరి నదిలో అతిరథ మహారథుల చేతుల మీదుగా అశేష భక్త జన సమక్షంలో అత్యంత వైభవంగా బాణాసంచా వెలుగుల్లోతెప్పోత్సవం జరిగింది. దీనిని చూడటానికి చుట్టుపక్కల నలుమూల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి, కృపాకటాక్షాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఐటిడిఏ పిఓ ముఖ్యులు హాజరయ్యారు.

# ఏ ఎస్ డబ్ల్యూ, వార్డెన్ లను సస్పెండ్ చేయాలి

## పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్

## సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగర్జునకి వినతి సమర్పించిన కె.భాస్కర్

**కర్నూలు టౌన్, డిసెంబర్ 22, (సీమకిరణం న్యూస్) :** సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల హాస్టల్ లో విద్యార్థినిలతో డ్యాన్స్ వేసిన ఏ ఎస్ డబ్ల్యూ మరియు వార్డెన్ లను సస్పెండ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది డిమాండ్ చేశారు. కర్నూలు పట్టణంలో గవర్నమెంట్ గెస్ట్ హౌస్ నందు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున గారికి వినితిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మంత్రిగారి స్పందించి ఆర్డీవో ద్వారా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జెడికి ఆదేశించారు. ఈ సందర్భంగా కె.భాస్కర్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో బి క్యాంపు లోని సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల హాస్టల్ నందు వికలాంగుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సు అనంతరం నిబంధనలకు విరుద్ధంగా రాత్రి సమయంలో విద్యార్థినిలతో డాన్స్ వేయడం సరైనది కాదని అన్నారు. బాలికల హాస్టల్ లో సాయంత్రం ఆరు తర్వాత ఏ వ్యక్తి, మగ అధికారులు కూడా ప్రాంగణంలోకి వెళ్ళకూడదు. కానీ హాస్టల్ లోకి ఏ ఎస్ డబ్ల్యూ మరియు వార్డెన్ లు వెళ్లి విద్యార్థినీలతో డ్యాన్సులు వేయడం



దుర్మార్గమని అన్నారు. ఇలా ప్రోత్సహించిన మహిళ హాస్టల్ వార్డెన్ ను తక్షణమే విధులు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సంరక్షణ అధికారిగా ఉండాల్సిన అధికారులే విద్యార్థినిలతో డ్యాన్సులు వేసిన వారిపై తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్, ప్రసాద్, కిషోర్, విరేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at Rayalaseema Printers , D.NO.70/108-18-32, Old Kallur, Kurnool. Andhra Pradesh. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830.website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com